Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 177
పేజీలు - 8 వెల- రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
బుధవారం 21, ఫిబ్రవరి-2024

## బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం



2లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్

### సర్వసన్నద్ధంగా కేంద్ర ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ,ఫిబ్రవరి20 : సార్వత్రిక ఎన్నికలతేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రకటించారు. ఈ క్రమంలో త్వరలోనే నోటిఫికేషన్ వెలువడుతుందని ప్రచారం సాగుతోంది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటిం చగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు మిగతా 3లో..

# పరువు నష్ట కేసులో రాహుల్‌కు ఊరట

- అమిత్‌షా వ్యాఖ్యల కేసులో బెయిల్
- సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత



లక్నో,ఫిబ్రవరి20 : కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా యూపీలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్.. కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. నాడు బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే భాజపా. ఓ హత్య కేసులో మిగతా 3లో..

## రాచకొండ పరిధిలో 8మంది
# ఇన్‌స్పెక్టర్ల బదిలీ



హైదరాబాద్,ఫిబ్రవరి20 : రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 8 మంది ఇన్‌స్పెక్టర్‌లు, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు వెంటనే బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు. హయత్‌నగర్ ఎస్‌హెచ్‌ఓగా జి.రామకృష్ణ, హయత్‌నగర్ డీఐగా జి.రుద్వీర్‌కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్‌హెచ్‌ఓగా వి.సైదిరెడ్డి, బాలాపూర్ ఎస్‌హెచ్‌ఓగా టి.భూపతి, డి.యాలాద్రి స్పెషల్ బ్రాంచికి, ఎన్.అశోక్, ఉప్పల్ ట్రాఫిక్-1 మిగతా 3లో..

## దశాబ్దాలుగా వారసత్వ రాజకీయాల్లో
# మగ్గిన కాశ్మీర్

- ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నవ్యపథం
- అడ్డుగోడ తొలగడంతో పురోగామి దిశగా పయనం
- దేశాభివృద్ధి అంటే..కాశ్మీర్ అభివృద్ధి కూడా
- కాశ్మీర్‌లో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- వారతస్వ రాజకీయాలపై ఘాటు విమర్శలు
- 370 ఆర్టికల్ సినిమాపై ప్రస్తావన

జమ్మూ,ఫిబ్రవరి20 : దశాబ్దాల తరబడి వంశపారంపర్య రాజకీయాల భారాన్ని జమ్మూకశ్మీర్ భరించాల్సి వచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. ఆ రాజకీయ నేతలు వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించేవారని, అయితే ..ఇప్పుడు అలాంటి పరిస్థితుల నుంచి విముక్తి లభిస్తున్నందుకు సంతోషంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. కొన్నేళ్లుగా జమ్ము కశ్మీర్‌ను ఎవరూ పట్టించుకోలేదని.. ఇవాళ ఇక్కడి నుంచి అభివృద్ధి పనుల్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం జమ్మూ నుంచి ఐఐటీ, ఐఐఎం, నవోదయ లాంటి విద్యాసంస్థలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. జమ్మూకశ్మీర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వికసిత్ కశ్మీర్‌కల సాకారం అవుతుంది. మోదీ గ్యారెంటీ అంటే ఇలా ఉంటుంది అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే అభివృద్ధి చెందిన జమ్మూకశ్మీర్ కూడా అని తెలిపారు. గత పదేళ్లలో ఈ ప్రాంతంలో కొత్తగా 50 డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. అప్పట్లో పాఠశాలలకు నిప్పంటించేవారని, ఇప్పుడు అలంకరిస్తున్నారని అన్నారు. బాలీవుడ్ నటి యామీ గౌతమ్ నటించిన ఆర్టికల్ 370 గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. మంగళవారం జమ్మూ పర్యటనకు వెళ్లిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో సంభాషించారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలోనూ ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానుందని విన్నాను. అది మంచి విషయం. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఆ చిత్రం ఉపకరించనుంది. జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధానమైన అవరోధంగా ఉండేది. దానిని భాజపా తొలగించడంతో ఇప్పుడు ఈ ప్రాంతం



సమతుల్యత దిశగా కదులుతోంది. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజలు రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని మోదీ అన్నారు. అలాగే వారసత్వ రాజకీయాలపైనా మిగతా 4లో..

## ఆందోళన కలిగిస్తున్న
# ఆత్మహత్యలు

- హాస్టళ్లలో సైకాలజిస్టులను నియమించాలి
- ఎమ్మెల్సీ కవిత వినతి



సూర్యాపేట,ఫిబ్రవరి20 : రాష్ట్రంలో విద్యార్థినుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రభుత్వం వీటిని సీరియస్‌గా తీసుకొని తక్షణమే సమీక్ష నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఇమాంపేట గురుకుల పాఠశాల విద్యార్థిని అస్మిత కుటుంబాన్ని మంగళవారం వారి స్వగ్రామమైన మోతె మండలం బురకచర్లలో పరమార్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకు విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రే లేరని విమర్శించారు. హాస్టల్స్ నిర్వహణలో పర్యవేక్షణ లోపం కనిపిస్తుందన్నారు. ప్రతి హాస్టల్‌లో ఫ్రెండ్లీ నేచర్ కల్పించాలని కవిత సూచించారు. ప్రతి హాస్టల్‌లో సైకాలజిస్టులను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని కల్పిం చాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడి నైనా తట్టుకునేలా విద్యార్థులను తయారు చేయాలని చెప్పారు. అస్మిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి పెట్టవద్దని కోరారు. ఆత్మహత్యలపై మిగతా 3లో..

# రాజ్యసభకు నడ్డా, సోనియాల ఎన్నిక

- పెద్దల సభలో అడుగు పెట్టనున్న సోనియా
- పలు రాష్ట్రాల్లో అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నికలు



3లో..

## నగరాభివృద్ధికి
# ప్రాపర్టీ టాక్స్ ముఖ్యం

- జీహెచ్ఎంసీకి అదే ప్రధాన ఆదాయ వనరు
- టాక్స్ వసూళ్లలో కొన్ని సమస్యలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్,ఫిబ్రవరి20 : నగరాభివృద్ధికి ప్రాపర్టీ టాక్స్ అనేది చాలా ముఖ్యమైన అంశమని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ.. ప్రాపర్టీ టాక్స్ అనేది జీహెచ్ఎంసీకి మేజర్ ఆదాయ మార్గమని చెప్పుకొచ్చారు. టాక్స్ వసూళ్లలో కొన్ని సమస్యలు ఉన్నాయని... సమీక్షల్లో పరిష్కార మార్గాలను వెతుకుతున్నామన్నారు. జీహెచ్ఎంసీ ఆదాయ మార్గాల వేటలో ఆయా పరిస్థితుల్లో మార్పులు చేర్పులు చేర్చుతున్నారని తెలిపారు. మిగతా 3లో..

## దమ్ముంటే అమేథీనుంచే
# పోటీ చేయండి

- రాహుల్‌కు స్మృతి ఇరానీ సవాల్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి20 : దమ్ముంటే అమేథీలో పోటీ చేయాలని, వయనాడ్‌ను వదలాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి .. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సవాల్ విసిరారు. వయనాడ్ నియోజకవర్గాన్ని వదిలేసి.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం అమేథీలోనే రాహుల్ పోటీ చేయాలని ఆమె అన్నారు. ఒకవేళ రాహుల్ నమ్మకంగా ఉంటే, వయనాడ్‌లో ఆయన పోటీ చేయాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ సీటుపై ఆయన అమేథీ నుంచి మాత్రమే పోటీ చేయాలని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సవాల్ విసిరారు. ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ ఛాలెంజ్ చేశారు. యూపీలోని అమేథీ సీటు నుంచి గతంలో స్మృతి ఇరానీపై రాహుల్ గాంధీ ఓడిపోయారు. 2019 జనరల్ ఎలక్షన్స్‌లో 50 వేల మిగతా 3లో..

## ప్రజానాడి




## తెలంగాణ బద్ధవ్యతిరేకి
# రేవంత్ రెడ్డి

- సిఎం కావడం జీర్ణించుకోలేకపోతున్నాం
- షాద్‌నగర్ బిఆర్ఎస్ సమావేశంలో హరీష్ రావు



షాద్‌నగర్,ఫిబ్రవరి20 : ఒక్కరోజు కూడా జై తెలంగాణ అనని వ్యక్తి, ఒక్కరోజు కూడా అమరుల స్థూపం వద్ద పువ్వు పెట్టని రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ సీఎం కావడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. గతంలో ఉద్యమ కారుల మీదికి తుపాకీ పట్టుకొని పోయిన వ్యక్తిని ఈరోజు అసెంబ్లీలో సీఎం కుర్చీలో చూస్తే చాలా బాధగా ఉందన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మిగతా 3లో..

## రూ.8,437 కోట్ల
# జీహెచ్ఎంసీ వార్షిక బడ్జెట్

- వాడీవేడిగా రెండోరోజు సమావేశాలు
- అధికారుల తీరుపై మండిపడ్డ కార్పొరేటర్లు



హైదరాబాద్,ఫిబ్రవరి20 : ఆర్థిక సంవత్సరం 2024 -25కి సంబంధించిన బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ప్రవేశపెట్టారు. రూ.8,437 కోట్ల వార్షిక బడ్జెట్‌ను జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ఆమె సమర్పించారు. సాధారణ బ్జడెట్ రూ.7937 కోట్లు కాగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు ఆమె వివరించారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో బ్జడెట్‌పై చర్చ జరిగింది. జీహెచ్ఎంసీ బ్జడెట్ లెక్కలో స్పష్టత కనిపించడం లేదని ఎంఐఎం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ విమర్శించారు. రూ.3,646 కోట్లు ఆదాయం చూపిస్తున్నారు. ఇందులో అన్ని ఖర్చులు కలిపి రూ.3,500 కోట్లు అవుతుంది. అన్ని ఖర్చులు పోగా మిగిలిన రూ.450 కోట్ల నిధులతో మాత్రమే జీహెచ్ఎంసీ నడుస్తుందా?' మిగతా 3లో..

## బాసర సరస్వతి ఆలయంలో పూజలు

**ప్రారంభమైన బిజెపి ప్రచార రథం**

**వచ్చే ఎన్నికల్లో మళ్లీ విజయం మాదే**

**ఎంపి సోయం బాపూరావు వెల్లడి**



నిర్మల్,ఫిబ్రవరి20 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరోమారు ఆదిలాబాద్‌లో బిజెపి జెండా ఎగురే స్తామని ఎంపి సోయం బాపూరావు వెల్లడించారు. తెలంగాణలో అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటామని అన్నారు,. మోడీ పాలనా దక్షతే మా ప్రచారం అని అప్రారు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి కమలం పార్టీ శ్రీకారం చుట్టింది. నేటి నుంచి మార్చి 2 వరకు విజయసంకల్ప యాత్ర పేరుతో రథయాత్రలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా మంగళవారం ఉదయం బాసర సరస్వతీ దేవి ఆలయం నుంచి బీజేపీ విజయసంకల్ప యాత్ర ప్రారంభమైంది. ఎంపీ సోయం బాపురావు, ఎమ్మెల్యే రామారావు పాటిల్ .. వాహనాలకు పూజలు నిర్వహించి అనంతరం యాత్రను ప్రారంభించారు. అంతకుముందు ఎంపీ సోయంబాపురావు, బీజేపీ నేతలు సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బాపురావు మాట్లాడుతూ.. విజయ సంకల్ప యాత్రలతో పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరిస్తున్నామన్నారు. మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి, జరగబోయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని.. అది మునిగే పడవ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ నుంచి తానే పోటీలో ఉంటానని.. భారీ మెజారిటీతో గెలుస్తానని ఎంపీ సోయం బాపురావు ధీమా వ్యక్తం చేశారు. అలాగే.. బాసరలో అస్సాం సీఎం హేమంత బిస్వా శర్మ, యాదాద్రిలో గోవా సీఎం ప్రమోద్ సావంత్ రథయాత్రలో పాల్గొంటారు. నారాయణపేటలో కిషన్ రెడ్డి, తాండూరులో రథయాత్రలో బండి సంజయ్ పాల్గొననున్నారు. డీకే అరుణ, ఈటల, లక్ష్మణ్, ఎంపీ ధర్మపురి అర్వింద్ తదితరులు రథయాత్రలో పాల్గొంటారు. 17 పార్లమెంట్, 14 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కిలోమీటర్ల మేర రథయాత్రలు సాగనున్నాయి. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కమలం పార్టీ నేతలు కలుసుకో నున్నారు. కేంద్ర విజయాలు, కాంగ్రెస్ కుంభకోణాలు, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు.

## రాజీవ్ రహదారి వంకరలు సరిచేయరా

**గత ప్రభుత్వం మాటలు చెప్ప కాలయాపన**



కరీంనగర్,ఫిబ్రవరి20 : రాజీవ్ రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు మార్గం లో నిత్యం ప్రమాదాలు సర్వసాధారణంగా మారా యి. ఈ రహదారిని సక్రమంగా మార్చాలని తెలంగాణ ఉద్యమ సమయంలో సిఎం కెసిఆర్, హరీష్ రావులు డిమాండ్ చేయడమే గాకుండా ఆందోళనలు కూడా చేపట్టారు. అయినా అది సాకారం కాలేదు. ఇప్పటికీ దానిని పట్టిచుకోవడం లేదు. రాజీవ్ రహదారిపై 24 గంటలపాటు వాహనాల రద్దీ ఉంటుంది. వంకరలు మూలములపులు సరి చేయాలన్న డిమాండ్‌ను గత ప్రభుత్వం ఏనాడూ పట్టించుకో లేదు. ఇటువంటి ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో రాజీవ్ రహదారికి రక్షణ చర్యలు పటిష్టం గా ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వాహన దారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రమాద సంఘటన జరిగిన సమయాల్లో అధికారులు హడావుడి చేసి నియంత్రణ చర్యలు చేపడతామని చెప్పడం మినహా శాశ్వతంగా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడంతో ప్రమాదాలు పునరావృత మవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. వరుస ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు గాలిలో కలుస్తున్నా రాజీవ్‌రహదారి నిర్వహణ సంస్థకాని, ఆర్అండ్‌బీ అధికారులు, పోలీసులు, ఇతర ఉన్నతాధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోకపోవడం ఆందోళనను కలిగిస్తున్నది. రక్షణ చర్యలు చేపట్టకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తూ ఇంకెందరి ప్రాణాలు బలితీసుకుంటారని ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని రాజీవ్ రహదారి, ఇతర ప్రధాన రహదారులు, రోడ్లతోపాటు గ్రామీణ ప్రాంతాల రోడ్లను ఆనుకుని ఉన్న వ్యవసాయ బావులు, ఎస్సారెస్పీ కాలువలు ఎలాంటి రక్షణ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. సాగునీటికాలువలవద్దరక్షణ గోడలు, ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## రక్తసిక్తంగా మారుతున్న రహదారులు

**అతివేగం,మద్యం కారణంగా తరచూ ప్రమాదాలు**




నెల్లూరు,ఫిబ్రవరి20 : జిల్లాలోని రహదారులు ప్రమాద కేంద్రాలుగా మారడంతో రోజుకు రెండు నుంచి మూడుకుపైగానే ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారిపై నిబంధనలు పాటించే వాహన దారులు కనిపించడం లేదు. నిబంధనల అమలులో వాహనదారులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎంతో మంది క్షతగాత్రులు అవుతుండగా సగటున రోజుకి ఒకరైనా ప్రాణాలు విడుస్తున్నారు. అతివేగం, నిద్రమత్తు, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. మరోవైపు రోడ్ల పక్కన విచ్చలవిడిగా వాహనాలు ఆపుతుండటం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి నివారణకు పోలీసు శాఖ, రవాణా శాఖలతోపాటు మరి కొన్ని శాఖలు చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఎవరికి వారుగా మిన్నకుండిపోతున్నారు. రోడ్డు పక్కనే వాహనాలు నిలుపుదలను అరికట్టడంలో అధికారులు నిత్యం విఫలమవుతూనే ఉన్నారు. దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే లారీలు, వాహనాల నిలుపుదల కోసం జిల్లాలో ఐదు ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఇక్కడ వాహనాలు ఆపడం, డ్రైవర్లు స్నానం చేసేందుకు, వంటలు వండుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. కావలి నుంచి తడ వరకు ఈ ప్రాంతాలు ఉన్నా ఇక్కడ నిలిపే వారి సంఖ్య అతి తక్కువగానే ఉంటోంది. మద్యం దుకాణాలు, దాబా హోటళ్ల వద్ద గంటల తరబడి వాహనాలు ఆపుతున్నారు. దీంతో ఈ వాహనాల ద్వారానే ప్రమాదాల సంఖ్య అధికంగా ఉంటుంది. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు కలిసి పని చేయాల్సిన పలు శాఖల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. జాతీయ రహదారులపై క్రాస్ పా యింట్లను ఆర్టీవో, పోలీసు, విద్యార్థులు సంయుక్తంగా సర్వే చేసి గుర్తించారు. 3వేలకుపైగానే క్రాస్ రోడ్లు ఉన్నట్టు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. డేంజర్ స్పాట్లను గుర్తించినా వాటిలో పూర్తి స్థాయిలో ప్రమాదాలను నివారించడంలో ఆర్టీవో అధికారులు సైతం నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూనే ఉన్నామని పోలీసులు అంటున్నారు. అతివేగం ప్రమాదాలకు కారణమని పదే పదే తెలుపుతున్నా ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.

## కరీంనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

**వలసకార్మికుల పూరిళ్లు దగ్ధం**

కరీంనగర్,ఫిబ్రవరి20: కరీంనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. జగిత్యాల రహదారిలోని సుభాష్‌నగర్‌లో వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికులు పూరిళ్లు వేసుకుని నివాస ముంటున్నారు. ఈ ప్రాంతంలో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 5 గ్యాస్ సిలిండర్లు పేలాయి. మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. పూరిళ్లలోని కార్మిక కుటుంబాలు మేడారం జాతరకు వెళ్లడంతో ప్రాణనష్టం తప్పింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే సుభాష్ నగర్ లో ఉన్న ఓ ఇంట్లో ఒక్కసారిగా మంటలు చేలరేగాయి. క్రమంగా పక్కన ఉన్న పూరిళ్లకు వ్యాపించడంతో ఐదు వంట గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడిపడుతున్నాయి. పరిసర ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. ఇండ్లలో నివసిస్తున్నవారు మేడారం జాతరకు వెళ్లడంతో ప్రాణ నష్టం తప్పింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉన్నది.

# బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం

- **కృష్ణానది ఒడ్డున కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు**
- **ఉమ్మడి వరంగల్ మినహా అన్ని జిల్లాల్లో యాత్రలు**
- **ఎవరితోనూ పొత్తు ఉండదని మరోమారు స్పష్టీకరణ**



నారాయణపేట,ఫిబ్రవరి20 : పార్లమెంటు ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎన్నికల రణభేరి మోగిస్తోంది. మరోవైపు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలో 14 శాతం ఓట్లు, 8 అసెంబ్లీ సీట్లు సాధించి జోష్ మీదున్న బీజేపీ కూడా ఎన్నికల సమర సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేపట్టిన భాజపా విజయ సంకల్పయాత్రలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలోని అత్యధిక లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా కృష్ణాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ యాత్రను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మక్తల్‌లో కృష్ణా నది వద్ద కృష్ణమ్మ విగ్రహానికి పూజలు చేసి బీజేపీ విజయ సంకల్ప యాత్రను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు డీకే అరుణ, ఏపీ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీకి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. పదేళ్ళలో కేంద్రం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యాత్రల్లో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు. కాంగ్రెస్ చేయబోయేది ఏమీ లేదు. బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉంది. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ ఎంపీ సీట్లు గెలుస్తాం. కంటి వైద్యం కోసమో కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవడం కోసమో కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు ఉంది. బీఆర్ఎస్‌తో మాకు పొత్తు ప్రసక్తే లేదు' అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఒక్క వరంగల్ తప్ప రాష్ట్రంలోని 17 ఎంపీ నియోజకవర్గాల్లో బీజేపీ విజయసంకల్ప యాత్రలు క్లస్టర్ల వారిగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆయన శంఖారావం పూరించారు. ఆ పార్టీ రాష్ట్రాన్ని ఐదు క్లస్టర్లుగా విభజించి యాత్రలను కొనసాగించనుంది. 17 పార్లమెంటు నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కి.మీ మేర యాత్రలు నిర్వహించనున్నారు. 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు ఉంటాయి. మార్చి 2న ఇవి ముగియనున్నాయి. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, భారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామని భాజపా నేతలు తెలిపారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. మోడీ నినాదాలు కూడా మిన్నంటాయి. ఇదిలావుంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉండదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. ఈ కీలక సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తాయంటూ కొద్ది రోజులుగా ఓ ప్రచారం జోరుగా జరుగుతోంది. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఈ పొత్తు ప్రచారానికి ఎంత గట్టిగా బ్రేకులు వేయాలని చూస్తున్నా అది ఆగడం లేదు. రెండు పార్టీలు ఈ వార్తలను కొట్టి పారేస్తున్నప్పటికీ అది ఇప్పటికే జనంలోకి బలంగా వెళ్లిపోయింది. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న ప్రచారం, నినాదం ఆ రెండు పార్టీలను బాగా దెబ్బ తీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు ప్రచారం వెళ్లిపోవడంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో డ్యామేజ్ మరింత ఎక్కువగా ఉంటుందని బీఆర్ఎస్, బీజేపీ భయపడుతున్నాయి. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. ఈ పొత్తుల ప్రచారానికి ఎలాగైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తు వార్తలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇదంతా కుట్రపూరిత ప్రచారం అంటూ ఆయన ఆరోపించారు.

## జగజ్యోతి ఇంట్లో 65 లక్షల నగదు స్వాధీనం

**4కిలోల బంగారు ఆభరణాల గుర్తింపు**

**అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అధికారులు**

**సోదాలు కొనసాగుతున్నాయని ఎసిబి వెల్లడి**



హైదరాబాద్,ఫిబ్రవరి20 : మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పని చేస్తున్న జగ జ్యోతిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో ప్రవేశపెట్టారు. జగజ్యోతి రూ.84 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు సోమవారం దొరికిపోయిన సంగతి తెలిసిందే. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ జగజ్యోతి ఇంట్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో ఎక్కడపడితే అక్కడ నగదు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. అలా మొత్తం ఆమె ఇంట్లో రూ.65 లక్షల నగదుతో పాటు 4 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లుగా అధికారులు తెలిపారు. జ్యోతి ఇంట్లో ఇంకా సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ ఆఫీస్‌లో జగజ్యోతి ఇంచార్జి సూపరింటెండెంట్ గా పని చేస్తున్నారు. ఓ బిల్డింగ్ కాంట్రాక్టర్ నుంచి రూ.84 వేలు లంచం తీసుకుంటూ సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఆమె లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అనంతరం పక్కా ప్రణాళికతో డబ్బు తీసుకుంటుండగా ఆమెను అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అధికారులు పట్టుకున్న అనంతరం ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆమె కార్యాలయంతో పాటు ఇంట్లోనూ సోదాలు నిర్వహించారు. కొద్ది రోజుల క్రితమే నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. ఔషధాల టెండర్ కోసం వెంకన్న అనే వ్యాపారి నుంచి సూపరింటెండెంట్ లచ్చు నాయక్ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. పక్కా ఎ÷-లాన్ తో వెంకన్న నుంచి లచ్చు నాయక్ ఆయన నివాసంలో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వారం రోజుల క్రితం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేట తహసీల్దార్ ను సైతం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టాదార్ పాస్ బుక్ జారీ చేసేందుకు ఓ వ్యక్తి నుంచి తహసీల్దార్ సత్యనారాయణ లంచం డిమాండ్ చేయగా.. బాధితుని ఫిర్యాదుతో పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఆ అధికారి పని పట్టారు. ఎమ్మార్వో డ్రైవర్ రూ.10 లక్షలు లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మార్వో తీసుకోమంటేనే తాను డబ్బు తీసుకున్నట్లు డ్రైవర్ అంగీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

## విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు : పిడిఎస్‌యూ

రాజమహేంద్రవరం,ఫిబ్రవరి20 : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్శిటీలను భ్రష్టుపట్టించారని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు అన్నారు. కొంతమంది వైస్‌ఛాన్స్‌లర్లు వైసీపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. విద్యకు పెద్దపీట వేస్తున్నామని చెప్పి భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విదేశీ యూనివర్శిటీలకు రెడ్‌కార్పెట్ పరుస్తూ దేశంలోని ప్రభుత్వ యూనివర్శిటీలను ధ్వంసం చేసే ఆలోచన చేస్తోందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు అన్నారు. ఉన్నత విద్యారంగాన్ని విదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మోదీ ప్రభుత్వం మాటల్లో స్వదేశీ విధానమని చెప్తుకుంటూ ఆచరణలో విదేశీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయీకరణ చేయడం తోపాటు విద్యను విదేశీ కార్పొరేట్‌శక్తులకు అప్పగిస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

## బైక్ అదుపుతప్పి బస్సుకిందపడ్డ టెక్కీ మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి20 : బైక్ అదుపు తప్పి ఆర్టీసీ బస్సు వెనక చక్రాల కింద పడి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మృతి చెందాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ, ఆటోనగర్‌కు చెందిన ఆకుల సాయి కృష్ణ(26) గచ్చిబౌలి జనార్దన్‌హిల్స్‌లోని సునీతా రెడ్డి లగ్జరీ మెన్స్ హాస్టల్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం అతను బైక్‌పై డీఎల్ఎఫ్ వైపు వెళుతుండగా, రాయదుర్గం నుంచి డీఎల్ఎఫ్ వైపు వస్తున్న హెచ్‌సీయూ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో బైక్ అదుపు తప్పి కింద్దపడ్డాడు. బస్సు వెనుక చక్రాలు అతడి తలమీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సారెస్పీ ఆయకట్టును కాపాడుకోవాలి

- **ఈ సీజన్ పంటలకుఅ వసరమైన మేర నీటి సరఫరా**
- **ప్రాజెక్ట్ అధికారులతో బాల్కొండ ఎమ్మెల్యే వేముల చర్చ**



నిజామాబాద్,ఫిబ్రవరి20 : ఎస్ఆర్ఎస్పీ నుంచి ఎంఎండీ వరకున్న ఆయకట్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. అందువల్ల ఎస్ఆర్ఎస్పీలో ఉన్న నీటిని వరద కాలువ ద్వారా దిగువకు కేటాయింపునకు కన్న ఎక్కువ వెళ్లకుండా చూడాలని ఎస్ఆర్ఎస్పీ ఎస్ఈకి సూచించారు. బాల్కొండ నియోజకవర్గంలోని ఉప్లూర్ వరద కాలువ ద్వారా దిగువకు నీరు వెళ్తుండటంతో ఆయన ప్రాజెక్టు ఎస్ఈతో మాట్లాడారు. డ్యాంలో నీటి నిల్వ ఎంత ఉంది.. ఈ సీజన్‌లో పంటలకు ఎన్ని టీఎంసీలు అవసరమవుతాయని అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ ప్రభుత్వం, అధికారులు నీటి విడుదల విషయంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నా ఎస్ఆర్ఎస్పీ నుంచి మిడ్‌మానేరు డ్యామ్ వరకు ఉన్న ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. వరద కాలువ ద్వారా ఎట్టి పరిస్థితుల్లో కిందికి కేటాయింపు కన్నా ఎక్కువ నీరు వదలొద్దని సూచించారు. అలాంటి నిర్ణయాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని.. ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడు తానని చెప్పారు. లేనట్లయితే రైతుల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు. నాగపూర్ వద్ద ఉన్న నాలుగు గేట్లలో వరద కాలువ ద్వారా నీటిని కిందికి వెళ్తున్నదని రైతులు చెప్పడంతో మరోసారి ఎస్ఈ మాట్లాడారు. వరద కాలువ ద్వారా నీరు వెళ్లడం లేదని మమ్మల్ని తప్పుదోవ పట్టించొదని, వెంటనే వరద కాలువ గేట్లను మూసి వేయించాలని ఆదేశించారు. అక్కడ గేట్లకు తేనెతుట్ట ఉండటంతో మూయలేకపోయామని అధికారి చెప్పడంతో అది చిన్న సమస్య అని.. ఆ కారణంతో గేట్లు మూయకుండా నీరు దిగువకు వృథాగా పోనియ్యడం సబబు కాదన్నారు. అవసమైతే ప్రజల సహకారంతో తేనెతుట్టని తొలగించి వెంటనే నాగపూర్ వద్ద ఉన్న గేట్లను మూసివేయాలని సూచించారు.

## రైతులకు భారంగా కూలీ రేట్లు

**ఇతర రాష్ట్రాల కూలీల రాకతో పెరగిన ఖర్చు**

**పెట్టుబడి పెరగడంతో ఆందోళనలో రైతు**



ఖమ్మం,ఫిబ్రవరి20 : మిర్చి రైతులను కూలీల కొరత వేధిస్తోంది. ఓ వైపు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాక ఆందోళనలు చెందుతుంటే పంట ఏరడానికి కూలీల సమస్య తీవ్రంగా మారింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొన్ని రోజులుగా మిర్చీ కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో స్థానికంగా కూలీలు దొరుకకపోవడంతో రైతులు ప్రత్యా మ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. ఖర్చు భారమైనా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. వరంగల్, ఖమ్మం ఉమ్మడి రెండు జిల్లాలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు సుమారు 25 వేల మందికి పైగానే పని చేస్తున్నారు. ఈ ఏడాది మిర్చీ పైరుపై వైరస్‌ల ప్రభావం ఎక్కువగా ఉండడంతో నివారణకోసం రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారు. దాంతో సాగుకే ఖర్చు తడిసి మోపెడైంది. పంట బాగానే పండినా కూలీల కొరతతో సకాలంలో పంటను తీసుకోలేకపోతున్నారు. స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లకు చెందిన సుమారు వేల మంది కూలీలు మిర్చీ కోతలు చేపడుతున్నారు. తమ పంటను కోసి విక్రయిం చేందుకు తొందర పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఖర్చు భారమైనా ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పంటను పండించిన మిర్చీ రైతులకు స్థానికంగా కూలీలు దొరక్క పోవడంతో పొరుగు రాష్ట్రాలకు ప్రయాణమై వలస కూలీలను మిర్చీ కోతలకు తీసుకు రావడం వారికి అదనపు భారంగా మారింది. పంట పండించడానికి అప్పో సప్పో చేసి రైతులు పెట్టుబడులు పెట్టారు. కానీ చేతి కందిన పంటను కోయించడా నికి కూలీలు దొరక్క పోవడంతో నానా అగచాట్లు పడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని అధిగ మించడానికి అన్నదాతలు వలస కూలీలపై ఆధారపడక తప్పడం లేదు. దీంతో రైతులకు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మిర్చి కోతలకోసం వచ్చే కూలీలు ఖమ్మం జిల్లాతోపాటుగా ఉమ్మడి వరంగల్, నల్లగొండ, గుంటూరు తదితర జిల్లాలకు కూడా వెళ్తుంటారు. కాగా.. కొందరు రైతులు తమ పరిచయాల మేరకు నేరుగా ఆయా ప్రాంతాలకు వెళ్లి కూలీలతో మాట్లాడి తీసుకొస్తున్నారు. ముందుగా అక్కడకు వెళ్లి, అడ్వాన్సు చెల్లించిన వారం రోజుల తర్వాత కూలీలు చెప్పిన ప్రాంతానికి చేరుకుంటున్నారు. పొరుగు రాష్ట్రాల కూలీలను రప్పించడం రైతులకు భారంగా మారుతుంది. పంటచేతికందిన సమ యంలో గ్రామాలలో కూలీల కొరత తీవ్రంగా ఉంది. దీంతో పొరుగు రాష్ట్రాల కూలీలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

## (మొదటిపేజీ తరువాయి)

## పరువు నష్ట కేసులో రాహుల్‌కు ఊరట

నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుందని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా.. భాజపా జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యూపీకి చెందిన భాజపా నేత విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా.. కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కర్ణాటక ఎన్నికల సందర్భంగా బెంగళూరులో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో విజయ్ మిశ్రా అనే వ్యక్తి సుల్తాన్‌పూర్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో సుల్తాన్ పూర్ లోని జిల్లా సివిల్ కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. మంగళవారం ఈకేసు విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం భారత్ జోడ్ న్యాయ్ యాత్రలో పాల్గొనేందుకు అమేథికి వెళ్లారు రాహుల్ గాంధీ. భారత్ జోడో న్యాయ్ యాత్ర మంగళవారంలో 38 వా రోజుకు చేరుకుంది. అమేధీ జిల్లాలో పురంత్ గంజ్ లతిరిగి ప్రారంభం అవుతుంది. ఈ యాత్ర రాయ్ మంగళవారం రాయ్ బరేలీ, లక్నో మీదుగా సాగనుంది. ఫిబ్రవరి 24 న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఉత్తరప్రదేశ్ లోని మొరదాబాద్ నుంచి ఈ యాత్రలో చేరనున్నారు. 2024 ఏప్రిల్ మే లో లోక్ సభ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపట్టింది. ఉత్తరప్రదేశ్ లోని అమేథీ ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోట. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ దాదాపు 55 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ కంచుకోట అమేథీని తిరిగి వశం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. అంతేకాదు భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా పార్టీలో వచ్చే లోక్ సభ ఎన్నికల వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది.

## మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్

నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత ఈసీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటితో పాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఇందుకోసం మార్చి 8-9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఈ బృందం సమావేశం కానున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, బలగాలపై అందులో చర్చించనున్నారు. ఆ తర్వాత మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించనుంది. లోక్‌సభతో పాటే స్థానిక అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మార్చి రెండోవారంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## రాచకొండ పరిధిలో ఇన్‌స్పెక్టర్ల బదిలీ

ఇన్‌స్పెక్టర్‌గా ఇ.వెంకట్‌రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్-2 ఇన్‌స్పెక్టర్‌గా ఎ.సూర్యనాయక్ బదిలీ అయ్యారు. ఎస్‌ఐలు కె.రాఘవేంద్రగౌడ్ చౌటుప్పల్ పీఎ?సకు, పి.మల్లయ్య రామన్నపేట్ ఎస్‌హెచ్‌ఓగా, హెచ్.రాఘవేందర్ స్పెషల్ బ్రాంచికి, నారాయణపూర్ ఎస్‌హెచ్‌ఓగా జె.జగన్ బదిలీ అయ్యారు. హైదరాబాద్ కమిషనరేట్‌లో వివిధ పోలీస్ స్టేషన్లలో విధుల నిర్వహిస్తున్న 38 కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆందోళన కలిగిస్తున్న ఆత్మహత్యలు

ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంటనే సమీక్ష నిర్వహించి ఆత్మహత్యల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. కవిత వెంట ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ బద్దవ్యతిరేకి రేవంత్ రెడ్డి

ఎమ్మెల్యే హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా, కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టినా ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు.. గంటలో షాద్‌నగర్‌లో ఉంటా అన్నారు. తన ఇల్లు కొంచెం ఇటుసైడే ఉంటదని, మిమ్మల్ని ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే మీ ఫోన్ కాల్ తో గంటసేపట్లో వచ్చేస్తానని భరోసా ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టినా అధైర్యపడొద్దని.. కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. తెలంగాణ కోసం సిరిపురం యాదయ్య ప్రాణాలు త్యాగం చేసిన రోజు నేడు. నిప్పు అంటించుకొని అమరుడు అయ్యాడు. ఎంతో మంది ఉద్యమకారుల పోరాట ఫలితం నేటి తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఈ సందర్భంగా అమరులు అందరికీ హరీష్ రావు జోహార్లు. చావు నోట్లో తల పెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించారు. కానీ రాష్ట్ర సాధనలో ఏ పాత్రలేని వ్యక్తి నేడు తెలంగాణ సీఎం అయ్యారంటూ రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అమరవీరులకు ఒక్క నాడు పువ్వు పెట్టని వ్యక్తి, ఒక్కనాడు జై తెలంగాణ అని వ్యక్తి సీఎం కావడం బాధాకరం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో షాద్ నగర్ ఎంతో క్రియాశీలకంగా పాల్గొంది. బీఆర్ఎస్ పార్టీకి కూడా అండగా నిలిచిందన్నారు. కానీ మొన్న జరిగిన ఎన్నికల్లో 7 వేల ఓట్లతో ఓడిపోయాం, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు వారికి ఓటు వేశారని హరీష్ రావు వ్యాఖ్యానించారు.

## దమ్ముంటే అమేథీనుంచే పోటీ చేయండి

ఓట్ల తేడాతో స్మృతి ఇరానీ గెలు పొందారు.అయితే ఆఎన్నికల్లో కేరళలోని వయనాడ్ సీటు నుంచి రాహుల్ విజయం సాధించారు. ఆ స్థానం నుంచి ఆయన 4.3 లక్షల ఓట్ల తేడాతో నెగ్గారు. గతంలో అమేథీ స్థానం నుంచి రాహుల్ గాంధీ మూడు సార్లు విజయం సాధించారు. 2004 నుంచి ఆయన ఆ స్థానం నుంచి గెలిచారు. కానీ 2019లో స్మృతి ఇరానీ చేతిలో ఓడిపో యారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఎక్కడ నుంచి పోటీ చేస్తారన్న విషయం ఇంకా తెలియలేదు. అమేథీ నుంచా లేక వయనాడ్ నుంచి రాహుల్ పోటీ చేస్తారా లేదా అన్న క్లారిటీ లేదు.

## నగరాభివృద్ధికి ప్రాపర్టీ టాక్స్ ముఖ్యం



రెసిడెంట్స్ నాన్ రెసిడెంట్స్‌పై టాక్స్ వేరువేరు రేట్లు ఉన్నాయన్నారు. రేట్ల మార్పుపై 2017లో ఒకసారి 2019లో జీవోలు విడుదల అయ్యా యన్నారు. డిగ్నిటీ హౌసెస్‌కు డోర్ నంబర్స్ వేసేందుకు యాక్షన్ మొదలయిందన్నారు. ఓయో హాస్టల్‌పై విచారణ చేసి టాక్స్‌పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. సెల్ఫ్ అసిస్మెంట్‌పై త్వరలోనే పూర్తి ప్రకటన చేస్తామన్నారు. జీఐఎస్ మ్యాప్‌ను జీహెచ్‌ఎంసీ త్వరలోనే మళ్ళీ గ్రౌండ్ చేస్తామన్నారు. టాక్స్ వసూళ్లలో చట్టం ప్రకారం వెళ్తున్నామని - నిబంధనలు అతిక్రమిస్తే పెనాల్టీ వేస్తామని స్పష్టం చేశారు. సిటిలో సెల్లార్‌లలో పార్కింగ్‌పై పోలీస్ - జీహెచ్‌ఎంసీ జాయింట్ సర్వే చేస్తామని వెల్లడించారు. పార్కింగ్ కోసం ఉన్న సెల్లార్‌లను ఇతర వాటి కోసం వాడితే కఠినమైన చర్యలు ఉంటాయని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ హెచ్చరించారు. కాగా... ప్రాపర్టీ టాక్స్‌పై కౌన్సిల్‌లో చర్చ జరిగింది. ఫేక్ డాక్యుమెంట్స్ పెట్టి ఇష్టం వచ్చినట్టు పర్మిషన్స్ తీసుకుంటున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు తెలిపారు. సెల్ఫ్ అసెస్మెంట్‌పై అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ప్రాపర్టీ టాక్స్‌పై చాలా ఆదాయం తగ్గుతున్నా.. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రెసిడెన్షియల్‌ను కమర్షియల్‌గా మారుస్తున్నప్పటికీ టాక్స్ కలెక్ట్ చెయ్యకపోవడంతో జీహెచ్‌ఎంసీ ఆదాయం కోల్పోతుందని బీఆర్ఎస్ కార్పొరేటర్లు వెల్లడించారు. బీజేపీ కార్పొరేటర్లు మాట్లాడుతూ.. టాక్స్ వసూలు చేస్తున్నాము కానీ ఎంత వరకు వారికి మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని ప్రశ్నించారు. జనానికి కనీసం పార్కింగ్ సదుపాయం కల్పించడం లేదన్నారు. హైటెక్ సిటీ, సరూర్‌నగర్‌లో ఒకే లాగా టాక్స్ వసూలు ఎట్లా చేస్తున్నారని నిలదీశారు. టాక్స్‌పై అధికారుల నిర్లక్ష్యంగా వహిస్తున్నారని మండిపడ్డారు. టాక్స్ కలెక్షన్ విభాగంపై క్రెడిబిలిటీ లేదన్నారు. తీసుకునే పర్మిషన్ ఒక్కటి.. అక్కడ నడిపించేది ఒక్కటి అంటూ బీజేపీ కార్పొరేటర్లు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ : జీహెచ్‌ఎంసీ బ్జడెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి. మంగళవారం పన్నుల వసూళ్లపై కౌన్సిల్లో కార్పొరేటర్లు చర్చను లేవనెత్తారు. పన్నుల వసూళ్లపై జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ వివరణ ఇచ్చారు. చట్టప్రకారమే నగరంలో పన్నులు వసూలు చేస్తున్నామని తెలిపారు.ఓయో వ్యాపారంపై విచారణ చేసి పన్నులు వసూలు చేస్తామని ఆయన తెలిపారు. అలాగే సెల్లార్ పార్కింగ్‌పై పోలీస్, జీహెచ్‌ఎంసీ కలిసి సర్వే చేస్తామన్నారు. కాగా, నిన్నటి సమావేశాల్లో ప్రకటనలపై పూర్తి నివేదిక ఇవ్వాలని కమిషనర్‌కు మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

# పెరిగిన దిగుమతులు



### దారికొస్తున్న వంటనూనెల ధరలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20 : దేశంలో వంటనూనెల ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత కొంత కాలంగా ధరలు దిగొచ్చాయి. ప్రస్తుతం ఆయిల్ నిల్వలు బాగా పెరగడంతో ధరలు తగ్గుముఖం పట్టినట్టు సమాచారం. రష్యా, ఉక్రెయిన్ దేశాల నుంచి దిగుమతులు జోరుగా సాగుతున్నాయి. కాని కార్పొరేట్ సంస్థల చేతుల్లో ఆయిల్ వ్యాపా రం చిక్కుకుపోవడం వల్ల ధరలను ఆయా సంస్థలే శాసించడం గమనార్హం. దేశ ఆర్థిక రంగాన్ని ఓ కుదుపుకుదిపి, ఎల్ఐసీ, బ్యాంక్‌లను కుదేలయ్యేట్టు చేసిన అదానీ కూడా ఆయిల్ రంగాన్ని ఏలేస్తున్నారు.జెమిని, ఫ్రీడమ్, రుచి వంటి సుమారు ఏడెనిమిది సంస్థల చేతుల్లో ఆయిల్ వ్యాపారం ఉంది. గతంలో కరోనాకు ముందు వరకూ సన్‌ఫ్లవర్ లీటర్ ఆయిల్ రూ.90 ఉండేది. ఒకానొక సమయంలో రూ.200 దాటేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వాల ఉదాసీనవైఖరి, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాయడం వంటి కారణాల వల్ల ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగిన సంగతి తెలిసిందే. కొంతకాలం ఉక్రెయిన్ యుద్ధం వల్ల దిగుమతులు ఆగిపోయాయనే కారణాలు చెప్పారు. సన్‌ఫ్లవర్, పామాయిల్ వంటి ముడిసరుకు ప్రతి రోజూ దిగుమతి అవుతూనే వస్తోంది. నిత్యావసర సరుకు కాబట్టి, కార్పొరేట్ సంస్థలు ఇష్టానుసారం ధరలు పెంచేశాయి. కానీ ప్రజల నుంచి, ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసన రావడంతో పాటు ప్రభుత్వాలకు ఈ ఆయిల్ జిడ్డు అంటుకునే పరిస్థితి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆరు నెలల నుంచి కొద్దిగా ధరలు తగ్గాయి. సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ ఫ్రీడమ్ ధర రూ.118లకు తగ్గింది.పామాయిల్ ధర రూ.95 వరకూ ఉంది. మరో రకం రూ.92 వరకూ ఉంది. కేంద్ర ప్రభుత్వం నిబంధనలు తొలగించడంతో ఎవరి ఇష్టం వారిదైంది. ప్రభుత్వాలేమీ పట్టించుకునే పరిస్థితి లేదు.దీంతో వివిధ కంపెనీలు వివిధ బ్రాండ్లతో విక్రయాలు చేస్తున్నాయి. ఒక్కో బ్రాండ్‌కు ఒక్కో ధర కనిపిస్తోంది. ఒక సంస్థ ఒక ధర నిర్ణయిస్తే, మరో సంస్థ కొంచెం తగ్గించి ధర పెడుతుంది. ఇది పెద్దగా తేడా ఉండదు. వాస్తవానికి సరుకు ప్రజల అవసరాలకంటే ఎక్కువగా ఉన్నప్పుడు ధరలు తగ్గడం మార్కెట్ సూత్రం. కానీ ఇక్కడ కొరత ఉన్నప్పుడు మాత్రమే ధర పెంచేస్తున్నారు. నిల్వలు పెరిగినా ధరలు మాత్రం ఎక్కువగా తగ్గించడంలేదు. ప్రస్తుతం అందు బాటులో ఉన్న వంటనూనెల నిల్వలను బట్టి, మరింతగా ఆయిల్ ధరలు తగ్గవలసి ఉందని మార్కెట్ పరిశీలకుల అంచనా. అయితే గతంతో పోలిస్తే మాత్రం ధరలు తగ్గాయనే అంటున్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం

### పంటలకు గిట్టుబాటులో గత ప్రభుత్వం నిర్లక్ష్యం

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



హైదరాబాద్,ఫిబ్రవరి20 : రైతులు పంట వేసిన రోజు నుండి ఆ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకొనేంతవరకు ఈ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి విషయంలో రైతులకు అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. కేవలం ఒకటి లేదా రెండు పంటల కొనుగోళ్లు చేసి మిగతా పంటలకు గిట్టు బాటు ధర అందించే విషయములో గత ప్రభుత్వ నిర్లక్ష్యధోరణి కారణంగా రాష్ట్రంలో 75శాతం సాగు విస్తీర్ణం రెండు,మూడు పంటల క్రిందకు వచ్చింది. ఈ పరిస్థితిని నివారించి అన్నీ పంటలకు గిట్టు బాటు ధర వచ్చే విధంగా అవసరమయ్యే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ క్రమనీలో పసుపు బోర్డు ఏర్పాటు, సెంటర్ల కొనసాగింపుకు విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. ఇప్పుడు మార్కెట్లకు పోటెత్తుతున్న మిర్చి పంట అమ్మకాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కానీ, ధర విషయంలో తేడా కానీ రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడమైనది. రాష్ట్ర స్థాయిలో మరియు జోనల్ స్థాయిలో పనిచేసే సంబంధిత అధికారులను అమ్మకాలు ఎక్కువగా జరిగే మార్కెట్లకు పర్యవేక్షకులుగా నియమించి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొనే ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సీజన్ లో రాష్ట్రంలో 3 లక్షల 91 వేల ఎకరాలలో మిర్చి సాగుచేయగా ఇప్పటికే 94395.08 మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్ కు రావడం జరిగిందని రానున్న రోజుల్లో 337014 మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉన్నదని కావున మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు ఎటువంటి నిర్లక్ష్యమునకు తావివ్వకుండా, అమ్మకాలు సజావుగా సాగేంధుకు అన్నీ చర్యలు చేపట్టాలని లేనిచో కఠినచర్యలు తీసుకొంటామని మంత్రి హెచ్చరించారు. అధే విధంగా వేరుశనగ అమ్మకాల్లో రైతులకు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే సత్వరము పరిష్కరించి అమ్మకాలు సజావుగా సాగేటటట్లు చూడాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో దాదాపు 2 లక్షల ఎకరాలలో వేరుశనగ సాగుకాగా 1.92 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి రాగలదని అంచనా వేయడం జరిగింది. ఇప్పటికే 93 వేల మెట్రిక్ టన్నులు అమ్మకానికి రాగా , స్వంత అవసరాలకు పోను ఇంకా మార్కెట్లకు 46 వేల టన్నుల వేరుశనగ వచ్చే అవకాశం ఉందని తెలియజేసారు. వ్యవసాయ ఉద్యానశాఖల నుంచి కూడా అధికారులను సంబంధిత జిల్లా అధికారులతో మిర్చి వేరుశనగ అధికంగా పండించే జిల్లాలను సందర్శించి, రైతులందరికీ మార్కెట్లకు ఉత్పత్తులను తీసుకొచ్చే విషయములో అవగాహన కల్పించగలరని ఆదేశించడమైనది.

## పగిడిద్ద రాజు పూజరుల విడిది కేంద్రం

### ప్రారంభించిన మంత్రి దనసరి అనసూయ సీతక్క



మేడారం,ఫిబ్రవరి20 : మంగళవారం పగిడిద్ద రాజు పూజరుల విడిది కేంద్రాన్ని పంచా యతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ 25 లక్షల రూపాయల నిధులతో నూతన విడిది కేం ద్రాన్ని నిర్మించినట్లు మంత్రి తెలిపారు. మహ బూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గం పోనుగొండ్ల గ్రామం నుంచి నేడు సాయం త్రం పెనక వంశీయుల పూజారుల ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల నడుమ మేడారనికి కాలి బాటన పగిడిద్ద రాజు పడిగే తో పూజారులు పయనం కానున్నారు అని ఈ సందర్భంగా ములుగు జిల్లా గోవింద రావుపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వం పూజరులా కోసం 25 లక్షల రూపా యల నిధులతో విడిది కేంద్రాన్ని నిర్మించింది అని తెలిపారు. రోజు రాత్రి పూజారులు విడిది కేంద్రం లో బస చేసి రేపు సాయంత్రం మేడారానికి చేరుకుంటారని దీంతో జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం ఔతుంది తెలిపారు

# మేడారం జాతరకు పర్యాటక శాఖ ఏర్పాట్లు



- వీ.ఐ.పీ దర్శనంతో హెలికాప్టర్ సర్వీసులు ఏర్పాటు
- వివిఐపి, వీఐపీలకు , హరిత హోటల్ లో ఏర్పాట్లు
- ఆదివాసి ఛాయా చిత్ర ప్రదర్శన,
- పర్యాటక సమాచార కేంద్రం ఏర్పాటు

మేడారం,ఫిబ్రవరి20 : మేడారం మహా జాతరకు పర్యాటక శాఖ తర పున సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే కుంభమేళా వంటి మేడారం మహా జాతర లో పర్యా టక శాఖ తరపున అనేక ఏర్పాట్లు చేయనైనది. మేడారం మహా జాతర సందర్భంగా హైదరాబాద్ నుంచి మేడారం వరకు విఐపి దర్శనం చేయించి, మళ్ళీ హైదరాబాద్ లో దించే హెలికాప్టర్ సర్వీ సులను భక్తుల సౌకర్యార్థం పర్యాటకశాఖ ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో ఈ స్థాయిలో జరిగే మరే జాతరలో కూడాఇలాంటి హెలికాప్టర్ సర్వీసు లులేవని, మేడారం జాతరలో మాత్రం ఐదవ సారి సైతం హెలికాప్టర్ సేవలను ఏర్పాటు చేశారు. మేడారం మహా జాతరకు వచ్చే వివిఐపీ, విఐపీల వసతి, భోజన ఏర్పాట్లను హరిత మేడారం వద్ద ఏర్పాటు చేశా రు.పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఉన్న హరిత రామప్ప , హరితగట్టమ్మ, హరిత లక్నవరం హరిత తాడ్వాయి, హరిత భవత హోటల్‌లో ఏర్పాట్లు చేయడం జరిగింది. హరిత హోటల్ మేడారం వద్ద గలఆదివాసి మ్యూజి యం ప్రాంగణంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఛాయాచిత్ర ప్రదర్శన, పర్యాటక సమాచార కేంద్రం ఏర్పాటు చేశారు. హరితగ్రాండ్ హోటల్ ప్రాంగణంలో ఆదివాసుల జీవన విధానం తెలిసే విధంగా ట్రైబల్ హట్స్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా మేడారం హరిత హోటల్ గ్రాండ్ సమావేశంమందిరంలో కేంద్ర ప్రభుత్వ టెక్స్ టైల్ మరియు హ్యాండ్లూమ్ మంత్రిత్వ శాఖ ద్వారా చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు.

## జాతరలో హోమియో, ఆయుర్వేద శిబిరం



మేడారం,ఫిబ్రవరి20 : మేడారం జాతరలో భక్తులకు అత్యవసర చికిత్స అందించేందుకు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వే దం, హోమియో శిబిరాన్ని ఏర్పాటు చేసి వై ద్యులు వారికి సేవలు అందిస్తున్నారు. అలాగే ఉచిత వైద్య శిబిరం ద్వారా ప్రస్తుతం 250 ఓపి లకు చికిత్స అందించారు. వైద్యులు ఆరో గ్య సమస్యలతో వచ్చే భక్తులకు పూర్తి స్థాయి లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

# తెలంగాణలో మూడు రాజ్యసభ సీట్లు ఏకగ్రీవం

### రేణుకాచౌదరి,అనిల్, వద్దిరాజుల ఎన్నిక



హైదరాబాద్,ఫిబ్రవరి20 : రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రం ముగియడంతో తెలంగాణ నుంచి పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో 3 స్థానాలకు కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఒకరు బరిలో నిలవగా.. ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే శ్రమజీవి పార్టీ తరపున జాజుల భాస్కర్, భోజరాజు కోయల్కర్, స్వతంత్ర అభ్యర్థిగా కిరణ్ రాథో డ్ లు నామినేషన్లు వేశారు. అయితే, రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేయాల నుకునే ఒక్కో అభ్యర్థికి కనీసం 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చే యాల్సి ఉంటుం ది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థు లకు మినహా మిగిలిన ము గ్గురికీ మద్దతుగా ఎమ్మెల్యేలె వరూ సంతకాలు చేయలేదు. ఈ క్రమంలో ఆ ముగ్గురి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్య ర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించనున్నారు. రేణుకాచౌదరి రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా పేరు పొందారు. 1984లో టీడీపీ ద్వారా రాజకీ యాల్లోకి వచ్చిన ఆమె.. 1986లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరే షన్ కు జరిగిన ఎన్నికల్లో బంజారాహిల్స్ నుంచి కార్పొరేటర్‌గా గెలి చారు. 1986 నుంచి 98 వరకూ రెండుసార్లు రాజ్య సభ సభ్యురాలిగా పని చేశారు. 1999, 2004లో ఖమ్మం లోక్ సభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. హెచ్ డీ దేవెగౌడ ప్రభు త్వంలో కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గా పని చేశారు. 2004లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గా, 2006 నుంచి కేంద్ర మహి ళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నుంచి పోటీ చేసి నామా నాగేశ్వరరావు చేతిలో ఓటమి పాలయ్యారు. సికింద్రాబాద్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంజన్ కుమార్‌యాదవ్ తన యుడే అనిల్ కుమార్ యాదవ్. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపో యారు. 2023లోనూ అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు యత్నిం చారు. అయితే, పార్టీలో వన్ ఫ్యామిలీ.. వన్ టికెట్ ఫార్ములా అమలుతో ఆ సీటును తండ్రి కోసం త్యాగం చేశారు. యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పని చేసి మంచి గుర్తింపు పొందడంతో రాజ్యసభ ఛాన్స్ దక్కింది. గతంలో బండ ప్రకాష్ రాజీనామా వల్ల ఖాళీ అయిన రాజ్యసభ సీటును వద్దిరాజుకు బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ ఇచ్చారు. 2022, మే 24న ఈ పదవికి ఎన్నికైన వద్దిరాజు కేవ లం రెండేళ్లే ఎంపీగా కొనసాగడంతో ఆయనకు మరోసారి గులాబీ బాస్ అవకాశం కల్పించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్య ర్థిగా వరంగల్ ఈస్ట్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బీఆర్ఎస్‌లో చేరారు. మొత్తంగా ఇద్దరు కాంగ్రెస్, ఒక బీఆర్ఎస్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైన ట్లు రిటర్నింగ్ అధికారి పకటించనున్నారు.

## రూ.8,437 కోట్ల జీహెచ్‌ఎంసీ వార్షిక బడ్జెట్

అని ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీలో ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉన్నాయని, రూ.3 వేల కోట్లు జీహెచ్‌ఎంసీకి ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ ఉన్నా రూ.1100 కోట్లు మాత్రమే తక్కువ పెట్టారు. జీహెచ్‌ఎంసీలో అదనపు ఖర్చుల కోసం ఆదాయ మార్గాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీ రూ.128 కోట్లు మాత్రమే లోన్స్ రూపంతో తెచ్చే పరిస్థితి ఉందని లెక్కలు చెప్తున్నాయని మ్మెల్యే మాజీద్ హుస్సేన్ ప్రస్తావించారు. జీహెచ్‌ఎంసీ బ్జడెట్ పుస్తకం అనేది లెక్కల కోసం మాత్రమేనా?. రూ.6 వేల కోట్ల లోన్ బకాయిలు ఉన్నాయి వాటి పరిస్థితి ఏంటి?. అప్పులు, లోన్స్ చూశాక జీహెచ్‌ఎంసీ పటిష్ఠంగా ఉందని ఎలా నమ్మాలి. ఆయా డివిజన్లకు 11వందల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని మ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల చర్యలు తీసుకునేందుకు జీహెచ్‌ఎంసీ సిద్ధమైంది. వివరాలు సేకరించాలని మేయర్ విజయలక్ష్మి నిర్ణయం తీసుకున్నారు. ఎక్కువకాలం పనిచేస్తున్న, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారి లెక్కలు తయారు చేయాలని మేయర్ ఆదేశించారు. లిస్ట్ రెడీ అయ్యాక ప్రభుత్వానికి అందించాలని లేదా ఇతర శాఖలకు పంపాలని జీహెచ్‌ఎంసీ యోచిస్తోంది. మరోవైపు జీహెచ్‌ఎంసీలో పని చేస్తున్న 45 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది.

# ప్రజల డబ్బుతో రాజకీయ నాయకుల సోకులు !

పార్లమెంట్ ఎన్నికలు ఎంతో దూరంలో లేవు. మరోమారు అధికారం కోసం బిజెపి...అధికారం ఇవ్వాలంటూ కాంగ్రెస్ కూటమి ప్రజలవద్దకు వస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో ప్రజలు రాజకీయ నాయకులను నిలదీయాల్సి ఉంది. అనేక అంవాలపై ప్రజలు సమాచార సేకరణ చేసి రాజకీయ నాయకుల మోసాలను గుర్తించాలి. ప్రదానంగా సేవచేయాల్సిన నేతలు ప్రజల సొమ్మును అప్పనంగా బొక్కేస్తున్నారు. వాటిని గుర్తించి నిలదీయాలి. ప్రధానంగా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో సౌకల సౌకర్యాలు పొందుతూ పెన్షన్లు కూడా పొందుతున్నారు. దీనిని ప్రధానంగా నిలదీయాల్సిన సమయం ఇదే. గెలిస్తే వీటిని రద్దు చేసుకోగలరా అని అడగాలి. ఎలాంటి బాధ్యత లేకున్నా ఎమ్మెల్యేలు, ఎంపిలు అయిన వారికి సకల సౌకర్యాలతో పాటు..జీతాలు, భత్యాలు,పెన్షన్లు ఉన్నాయి. కానీ గొడ్డు చాకిరీ చేస్తున్న ఉద్యోగలకు పెన్షన్ మాత్రం ఎత్తేశారు. ఇదేమిటంటే.. ఖజానాపై భారం పడుతుందని రద్దు చేశామని చెప్పుకొచ్చారు. పెన్షన్ పునరుద్దరణ కోసం ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నా పట్టించు కోవడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు సౌకర్యాలు రాజకీయ పదవులు వెలగబెడుతున్న వారికి మాత్రం ఎందుకన్న దానికి సమాధానం లేదు. రాజకీయంగా వెనకేసుకుంటున్న వారు అన్ని రకాల విలాసాలు పొందుతున్నారు. ముందుగా వీరి భోగాలు, సౌకర్యాలు,జీతాలు, పెన్షన్లపై ప్రజలు యుద్ధం చేయాలి. వీరికి రాజకీయాల్లో ఇలాంటి సౌకర్యాలు లేకుండా చేయాలి. వీరు ప్రజాసేవ చేస్తామని చెప్పి పదవుల్లోకి వచ్చిన వారికి ఇలాంటి సౌకర్యాలు ఇవ్వాల్సిన అసవరం లేదు. ఇది కేవలం ఉద్యోగుల హక్కుగా చూడాలి. వారికి మాత్రమే పెన్షన్ హక్కుగా రావాలి. చేతిలో అధికారం ఉందికదా అని రాజకీయ నేతలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేస్తున్నారు. తమకు అనుకూలంగా చట్టాలు చేయడంలో సిద్దహస్తులుగా పేరు తెచ్చుకుంటున్నారు. ఇందుకు అన్ని పార్టీలదీ ఒకే దారి. ప్రజలకు పనికివచ్చే పనుల్లో మాత్రం నిర్లక్ష్యం నిరంతరాయంగా ఉంటూనే ఉంది. ప్రభుత్వ సేవలో నిమగ్నమైన ఉద్యోగికి వయసు మళ్ళిన తర్వాత ఆసరాగా ఉండేందుకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఎత్తి వేయడం ద్వారా మరణశాసనం విధించారు. ఉద్యోగ విరమణ తరవాత మీ చావు మీరు చావండన్న రీతిలో ప్రభుత్వ నిర్ణయం ఉంది. బ్రిటిష్ కాలం నుండి 1950 వరకు పెన్షన్ ఇవ్వటం అనేది ప్రభుత్వాలు బాధ్యతగా చేస్తూ వున్నాయి. 1951లో పోరాటాల ఫలితంగా పెన్షన్ గ్యారెంటీ స్కీం ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వాలు నిర్ధారించిన కొంత మొత్తంలో పెన్షన్ ఇచ్చేవారు. 1982లో సుప్రీంకోర్టు 'పెన్షన్ భిక్ష కాదు. హక్కు. ఇది ఉద్యోగి సామాజిక భద్రత' అని తీర్పు ఇచ్చిన తర్వాత ట్రిబుల్ బెనిఫిట్ స్కీమ్ అమలులోకి వచ్చింది. అప్పటినుంచి నిరాఘాటంగా పెన్షన్ అమలవుతోంది. ఉద్యోగి చరమాంకంలో అత్యంత గౌరవప్రదమైన భృతిగా పెన్షన్ ఉపయోగపడుతుంది. జనవరి 2004 తర్వాత అపాయింట్ అయిన ఉద్యోగికి దీనిని తొలగించారు. పాలకుల దుర్బుద్దికి ఇది పరాకాష్టగా చూడాలి. పెరుగుతున్న ధరలు, అవసరాల సమయం లో పెన్షన్ల లేకుండా చేయడం దొంగ దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. న్యూ పెన్షన్ స్కీం పేరుతో, గ్యారెంటీ లేని పెన్షన్, మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి తీసుకునే పెన్షన్‌గా మార్చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగి సామాజిక భద్రత కోసం ప్రభుత్వమే ఇవ్వాల్సిన పెన్షన్‌ని మార్కెట్ శక్తుల దయా దాక్షిణ్యాల మీదికి వదిలి పెట్టడం ద్వారా కేంద్రం నిరంకుశ విధానాలను అమలు చేస్తోంది. దీనిపై కనీసం చర్చ కూడా చేయడంలేదు. చట్టసభల్లో దీనిపై ఎలాంటి ప్రస్తావనా తీసుకుని రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బాధ్యత నుండి ఎందుకు తప్పుకుంటున్నాయన్నదానికి ఖచ్చితమైన సమాధానం లేదు. ఇది ఓ రకంగా సుప్రీం తీర్పును కాలరాయడం తప్ప మరోటి కాదు. ఉద్యోగులకు తొలగించిన పెన్షన్ రాజకీయ నాయకులకు మాత్రం ఎందుకు ఇవ్వాలి. వారేమైనా పరీక్షలు పాసయ్యారా..? వారేమైనా ప్రభుత్వ ఉద్యోగులా అన్నది ఇప్పుడు చర్చించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హక్కులన్నిటిని ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకోవడంలో కార్పోరేట్ కుట్ర ఉంది. ఆర్థిక సంస్కరణల సమయంలో ప్రపంచ బ్యాంక్ విధించిన షరతలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. దానిలో భాగంగానే హక్కుగా ఉన్న పెన్షన్ని కాంట్రిబ్యూషన్ పెన్షన్‌గా మార్చింది. ప్రభుత్వం కార్పొరేట్లకు కావాల్సిన నిధులు సేకరించేందుకు చూపే శ్రద్ధ ఉద్యోగులపై మాత్రం చూపడం లేదు. అలాంటప్పుడు ముందుగా రాజకీయ నాయకుల పెన్షన్లను, జీతభత్యాలను రద్దు చేయాలి. ఇప్పటికే ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ నినాదంతో సైనికులు పెన్షన్ కోసం పోరాడుతూనే ఉన్నారు. 2004 తర్వాత అపాయింట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానం వద్దు, పాత పెన్షన్ విధానమే కావాలనే డిమాండ్‌తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, పోరాటాలు చేస్తున్నారు. అయినా పాలకుల్లో చలనం కానరావడం లేదు. ఎల్ఐసి, పోస్టల్, రైల్వే...ఇలా అన్ని రంగాల వారు పెన్షన్ భిక్ష కాదు హక్కు అని పెద్ద ఎత్తున పెన్షన్ కోసం పోరాడుతున్నారు. ప్రతిదీ సరుకు చేస్తున్న ప్రభుత్వం పెన్షన్‌ని కూడా సరుకుగా మారుస్తున్నది. వ్యాపారధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పుడు రాజకీయ నాయకులకు ఇచ్చే జీతభత్యాలను కూడా మార్కెట్ వస్తువుగానే చూడాలి. వారికి కూడా పెన్షన్,భత్యాలు కట్ చేయాలి. 10 శాతం కంట్రిబ్యూషన్‌తో పెన్షన్‌ని కొనుక్కోమని చెబుతున్నది. ప్రభుత్వం కడుతున్న 10శాతం కాంట్రిబ్యూషన్‌ని కట్టకుండా ఎగనామం పెడుతున్నది. ఇలా సమీకరించిన 20 శాతం ఫండ్లు ప్రభుత్వం తన ఖాతాలో ఏమైనా ఉంచుతుందా అంటే అదీ లేదు. షేర్ మార్కెట్లో కార్పొరేట్ శక్తులకు అందుబాటులో ఉంచుతుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకి ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తే ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న తీరు రాజకీయనాయకుల దుర్నీతికి నిదర్శనంగా చూడాలి. అయితే 2100 సంవత్సరానికి పెన్షన్లు అత్యంత భారమైపోతాయని, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం లో ఎక్కువశాతం పెన్షన్‌కి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ప్రజల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని వాదిస్తోంది.

# తెలుగుకు పునర్వైభవం తేవాలి

## తెలుగుకు పట్టిన తెగులును వదిలించాలి
## (అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా)



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

జంతువుల నుండి మానవుని వేరు చేసేది భాష ఒక్కటే. భాష లేకపోతే మన భావాలను ఇతరులతో వ్యక్తీకరించడం సాధ్యం కాదు. సమాజం ద్వారా వ్యక్తి లోనికి ప్రవేశించి వ్యక్తిని సామాజికుడిని చేసేది మాతృభాష. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతోంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది.. ఇదంతా గత కాలం గురించి పూర్తిగా తెలిసిన తెలుగు వారికి, తెలియనిది ఏమీ కాదు. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. వెనుజులకు చెందిన వర్తకుడు నికొలో డా కాంటి భారతదేశం గుండా ప్రయాణిస్తూ, తెలుగు భాషలోని పదాలు ఇటాలియన్ భాష వలె అజంతాలు (అచ్చు చివరన కలిగి) గా ఉండటం గమనించి తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి - విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టి పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికి అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు ... ప్రఖ్యాత ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ ఏమి చదవుకుని, ఆంగ్ల సాహిత్య శిఖరంలా ఎదిగారనేది అర్థం చేసుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు 9.3 కోట్ల మందికి మాతృభాషగా ఉంది. భారతావనిలో హిందీ 366 మిలియన్ల, బెంగాలీ 83 మిలియన్ల, తెలుగు 74 మిలియన్ల, తర్వాత మరాఠీ 72, తమిళం 61, కన్నడం 55, ఉర్దూ 52, గుజరాతీ 46, మలయాళం 33, ఒరియా 33 మిలియన్ల మంది మాట్లాడుతూ 10 స్థానాలలో ఉన్నారు. తెలుగు భాషను 2008 అక్టోబరు 31న భారత ప్రభుత్వం ప్రాచీన భాషగా గుర్తించింది. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో "మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు" అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. "తెలుగుకు" పట్టిన ఈ "తెగులు" ఈనాటిది కాదు. కాలక్రమేణా, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దు కుంటోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. తెలుగు భాషాభిమానులు ప్రపంచ వ్యాప్తంగా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాషలందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, "మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం". అన్న మాటలను మననం చేసుకోవాలి. మారిషస్ లో తెలుగు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయ స్థాయి కోర్సుల నిర్వహణబీ ఆస్ట్రేలియా ప్రభుత్వం అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో పన్నెండో తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలుగుతున్నది. అమెరికాలో తెలుగు వారి కోసం బ్యాలెట్లపై ఇటీవలే తెలుగులో ముద్రించడం వంటి అంశాలను గమనించాలి.




పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరి పోవడానికి సిద్ధంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవను, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి సి.పి. బ్రౌన్ అందించిన సేవలను ఒకసారి గుర్తు చేసుకోవాలి. గొప్పలను ప్రదర్శించడం కాదు, గొప్పలను నిలబెట్టు కోవడమే గొప్ప.

# సేంద్రియ పంటలను ఎంచుకోవాలి

## పరిస్థితులకు బట్టి పంటల విధానం.. రైతులకు శాస్త్రవేత్తల సూచన

నిజామాబాద్,ఫిబ్రవరి20 : రైతులు అప్పుల నుంచి బయటపడేందుకు లాభసాటి, నాణ్యమైన పంటలు పండించాలని వ్యవసాయవేత్తలు సూచిస్తున్నాచారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు పాటించి మంచి దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. రసాయన ఎరువులు వాడకంతో రైతులు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. రైతులు ఒకే సమయంలో ఒకే రకమైన పంటలు పండించడంతో నష్టపోతున్నారని అన్నారు. మారుతున్న పరిస్థితుల్లో డిమాండ్ ఉన్న పంటలను కేవలం సేంద్రియ పద్దతుల్లో పండించడం ద్వారా లాభాలు ఆర్జించాలన్నారు. అలాగే దీనిని అలవాటు చేసుకోవాలని అన్నారు. దుకాణాదారుల మోసపూరిత మాటలు నమ్మకూడదని, సారవంతమైన భూములను కాపాడుకోవాలని సూచించారు. అప్పుడే పంటలకు అంతర్జాతీయంగా కూడా డిమాండ్ ఉంటుందన్నారు. మార్కెట్‌లో డిమాండ్, అవసరాలకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని చెప్పారు. జొన్న, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలను పండించాలని సూచించారు. రైతులు పత్తిని సీసీఐ వారికి అమ్మకుండా ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మడంతో నష్టపోతున్నారని తెలిపారు. జీవ వైవిధ్యాన్ని పెంపొందించాలని, అంతరిస్తున్న అటవీ సంపదను కాపాడుకోవాలని అన్నారు. 267 రకాల పురుగులు పంటలను నాశనం చేస్తున్నాయని, జిల్లాలో వంద ఏండ్లకు పైగా పత్తి పంట సాగు చేస్తున్నారని, నిపుణులు, అనుభవజ్ఞులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనల ప్రకారం వ్యవసాయం చేయాలని సూచించారు. దిగుబడి పెరుగుతున్న కొద్దీ ధరలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయరంగంలో పురాతన పద్ధతులను పరిశీలించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# తెలుగు నాటక రంగంలో స్థానం వారిది ప్రత్యేక స్థానం

## ఫిబ్రవరి 21స్థానం నరసింహారావు వర్థంతి

స్థానం నరసింహారావు (23.9.1902 -21.2.1971)



ఆంధ్ర నాటకరంగ చరిత్రలో నరసింహారావుది ప్రత్యేక స్థానం. నాటక రంగం మనగలిగినంత కాలం ఆయన పేరు శాశ్వతంగా నిలిచి పోతుంది. ఆయన స్త్రీ పాత్రధారణలో అసాధారణ ప్రజ్ఞ కనబరచి నాటక రంగానికే వన్నె తెచ్చారు. పురుషులే స్త్రీ వేషాలు వేసే ఆ నాటి రోజుల్లో రంగస్థలంపై విభిన్నమైన, పరస్పర విరుద్ధమయిన పాత్రలను ధరించి, ధరించిన ప్రతి పాత్రలోను తమదైన ప్రత్యేకతను చూపించి లీనమై, ముప్పయి సంవత్సరాలపాటు లక్షలాది మంది ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసిన ప్రతిభ ఆయనకే సొంతం. నటకావతంస, నటశేఖర, నాటకకళా ప్రపూర్ణ, పద్మశ్రీ వంటి బిరుదులు, పురస్కారాలు ఆయనను వరించాయి. స్థానం నరసింహారావు (సెప్టెంబర్ 23, 1902 - ఫిబ్రవరి 21, 1971) ప్రసిద్ధ రంగస్థల, తెలుగు సినిమా నటులు. సత్యభామ, చిత్రాంగి మొదలైన అనేక స్త్రీ పాత్రలను సుమారు 40 సంవత్సరాలకు పైగా ధరించి 3వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. ప్రేక్షకాభిమానంతో సహా పద్మశ్రీ పురస్కారం పొందాడు.స్థానం నరసింహారావు 1902, సెప్టెంబర్ 23 న హనుమంతరావు, ఆదెమ్మ దంపతులకు గుంటూరు జిల్లా బాపట్ల లో జన్మించారు.ఆయన చిన్నతనంలో కూచిపూడి భాగవతులు వచ్చి బాపట్లలో ప్రదర్శనలు ఇచ్చేవారు. అందులో వెంపటి వెంకటనారాయణ అనే ఆయన భామ వేషం అద్భుతంగా కట్టేవారట. ఆ స్త్రీ వేషం తన మనసులో ఎంతో ఆదరంతో మనసులో నిలిచి పోయి ఉండేదని చెప్పారు. ఈ దృశ్యాలన్నీ ఆయన రంగస్థల ప్రవేశం చేయడానికి దోహదం చేశాయి. 1921లో బాపట్లలోనే జంట కవులైన తిరుపతి వేంకటకవులకు, కొప్పరపు కవులకు శతావధానం పోటీ జరిగింది. నెగ్గిన తిరుపతి వేంకటకవులని సత్కరించాలని భావించారు. ఆ సందర్భంగా ప్లీడరు గుమస్తాల బృందం చేత సత్య హరిశ్చంద్ర నాటకం వేయించాలని నిర్ణయించారు. ఆహ్వానాలు వెళ్లిపోయాయి. కానీ చంద్రమతి వేషధారి అస్వస్థుడై రాలేకపోతున్నట్టు చివరి నిమిషంలో తెలిసింది. ప్రత్యామ్నాయం ఏదీ సాధ్యం కాలేదు. చంద్రమతి పాత్రధారి మరొకరు దొరకలేదు.మరో నాటకం వేద్దామంటే పాత్రధారులంతా లేరు. గుండెల్లో రాయి పడింది. అప్పుడే ఆపద్బాంధవుడిలా స్థానం దొరికాడు చోరగుడి హనుమంతరావుకి. వారి నాటకం రిహార్సల్స్ జరుగుతున్నప్పుడు వెళ్లి కూర్చోవడంతో పద్యాలన్నీ వచ్చేశాయి. ఒకసారి ఎవరూ లేనప్పుడు పాడుకుంటూ ఉంటే హనుమంతరావు విన్నారు. ఆ ధైర్యంతోనే చంద్రమతి వేషం వేయించారు. స్థానం వారికి చిన్నతనంలోనే చిత్రలేఖనం కూడా అబ్బింది. ఆ కళతోనే, వేరే ఒకరి ఇంట రహస్యంగా తన వేషం తనే వేసుకున్నారాయన. చిన్న చిన్న లోపాలు ఉన్నా అరంగేట్రంలోనే తిరుపతి కవుల ఆశీస్సులు అందుకున్నారు స్థానం.తెనాలిలోని శ్రీరామ విలాస సభలో ప్రవేశించి ఆకాలంలోని గొప్ప నటులందరి సరసన పాత్రలు ధరించి దేశమంతటా పర్యటించి అపారమైన అనుభవం సంపాదించారు.వరంగల్‌లో 'కృష్ణలీల' నాటకంలో యశోద వేషం వేసినందుకు ఆయన జీవితంలో తొలి బంగారు పతకం వచ్చింది. అనతికాలంలోనే ఆయన పేరు మారుమోగిపోయింది. కాపురం బాపట్ల నుంచి తెనాలికి మారింది. శ్రీరామవిలాస సభ అనే నాటక సమాజాన్ని స్థాపించి నటననే జీవికగా చేసుకున్నారు. రోషనార (రోషనార నాటకం), తామీనా (రుస్తుం సొహరాబ్ నాటకంలో), సంయుక్త (రాణీ సంయుక్త), శకుంతల (అభిజ్ఞాన శాకుంతలం), సత్యభామ (శ్రీకృష్ణ తులాభారం), చిత్రాంగి (సారంగధర), దేవదేవి (విప్రనారాయణ), కోకిల (కోకిల నాటకం), మల్లమ్మ (బొబ్బిలి), మధురవాణి (కన్యాశుల్కం), అనసూయ (అనసూయ నాటకం), మురాదేవి (చంద్రగుప్త), చింతామణి (చింతామణి), సుభద్ర (వీరాభిమన్య), సరళ (ఛత్రపతి శివాజీ), విద్యాధరి (కాళిదాసు), చండిక (చండిక నాటకం) వంటి పాత్రలు వేశారు. ఎన్ని పాత్రలు పోషించినా, ఆయన వేసిన సత్యభామ పాత్ర పోషణ న భూతో న భవిష్యతి. మీర జాల గలడా నా యానతి అన్న పాటకు ఆయన చేసిన గాత్రం, చూపిన అభినయం నాటక ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయాయి. ఆంధ్రదేశంలో దాదాపు 3,000 సార్లు రంగస్థలం మీద పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించి ప్రజాభిమానాన్ని చూరగొన్నాడు. శృంగార రసాన్ని ప్రతిబింబించే రీతిలో సత్యభామ పాత్ర, ప్రణయానికి చిత్రాంగిగా, వీరరసాన్ని చిత్రించడంలో రోషనార నాటకంలో రోషనారగా, వలపుల చింతామణిగా, ప్రణయదేవతగా, భక్తురాలిగా, దేవదేవిగా, మధురాతి మధురమైన మధురవాణిగా నవరసాలు కలిగిన పాత్రలను ప్రతిభావంతంగా పోషించాడు. వేషధారణ, వస్త్రాలంకరణలో స్థానం వారిది ఒక ప్రత్యేకత. రకరకాల చీరకట్టు సొగసులతో మనోహరంగా రంగస్థానం మీదకు ప్రవేశించి ప్రేక్షకుల్ని మంత్ర ముగ్ధుల్ని చేశారు. వీరు సినీ రంగంలో రాధాకృష్ణ (1939), సత్యభామ) వంటి కొన్ని సినిమాలలో నటించారు. 1931 నుండి 1942 వరకు మద్రాసులో సినీనటుడిగా వున్నారు. ఆయన పాడిన పాటలు, పద్యాలు గ్రామ పోన్ రికార్డులుగా వచ్చి శ్రోతల్ని ఎంతగానో అందించాయి. తన నటనానుభవాలను చేర్చి "నటస్థానం" అనే గ్రంథాన్ని ఆయన రచించారు.స్థానం నరసింహారావు 1971 ఫిబ్రవరి 21 తేదీన మరణించారు.1956 లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఆయన ఈ బహుమతిని పొందిన తొలి ఆంధ్రుడు, కళాకారుడు. ఆయన రంగ స్థలం పై చూపించిన సమయస్ఫూర్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతి తెలుగు వాచకంలో ఒక పాఠం కూడా పెట్టింది. అయన నటనకు ముగ్ధులైన రంగూన్ ప్రజలు 1938లో బంగారు కిరీటాన్ని బహూకరించారు.

# దశాబ్దాలుగా వారసత్వ రాజకీయాల్లో మగ్గిన కాశ్మీర్

(మొదటిపేజీ తరువాయి)



విమర్శలు చేశారు. ఈ క్రమంలో జమ్మూ కశ్మీర్‌లో ఈరోజు 32 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కుటుంబ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్ అనేక దశాబ్దాలుగా రాజవంశ రాజకీయాల బాధితురాలిగా ఉందన్నారు. వంశపారంపర్య రాజకీయాలు చేస్తున్న వారు తమ ప్రయోజనాల కోసం మాత్రమే చూసుకున్నారు తప్ప మీ ప్రయోజనాలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. వంశపారంపర్య రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతేనని వెల్లడించారు. తమ కుటుంబం గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తులు మీ కుటుంబం గురించి చింతించరని చెప్పారు. ఆర్టికల్ 370ని ప్రధాని మోదీ గోడతో పోల్చారు. ఆ గోడను బీజేపీ ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ సమతుల్య అభివృద్ధి దిశగా కొనసాగుతోందన్నారు. ఈరోజు వందలాది మంది యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశామని మోదీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే జమ్మూకశ్మీర్ ఈ వంశపారంపర్య రాజకీయాల నుంచి విముక్తి లభిస్తుందన్న సంతృప్తి ఉందన్నారు. జమ్మూకశ్మీర్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం భారీ కానుకలు అందించారు. సంగల్దాన్ స్టేషన్- బారాముల్లా స్టేషన్ మధ్య మొదటి ఎలక్ట్రిక్ రైలును ప్రధాని ప్రారంభించారు. బారాముల్లా-శ్రీనగర్-బనిహాల్-సంగల్దాన్ సెక్షన్ (185.66 కి.మీ) మధ్య కొత్త రైలు మార్గంతో సహా జమ్మూ, కాశ్మీర్‌లో వివిధ రైల్వే ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. ఎంఏ స్టేడియంలో పదేళ్ల క్రితం డిసెంబర్ 2013లో జమ్మూలోని ఇదే స్థలంలో లాల్కర్ ర్యాలీని ఉద్దేశించి ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. జమ్మూలో కూడా ఐఐటీ, ఐఐఎం వంటి విద్యాసంస్థలు ఎందుకు నిర్మించలేరని అప్పుడు ప్రశ్నించామని... ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చామని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్మించామని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్రానికి చెందిన రెండు ఎయిమ్స్, ఐఐటి, ఐఐఎంలు వచ్చాయి. జమ్మూ కాశ్మీర్‌లో సామాజిక న్యాయం కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గుజ్జర్లు, పహారీలు, ఎస్టీలు, ఎస్సీలు, కాశ్మీరీ పండిట్లు, పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులు రాష్ట్రంలో తమ హక్కులను పొందారని గుర్తు చేశారు. ఆర్టికల్ 370' సినిమా విషయానికొస్తే.. ఆదిత్య సుహాస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆర్టికల్ 370 నేపథ్యంలో కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఇందులో ఓ పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో కనిపిస్తూ ఆకట్టుకోనుంది యామీ. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియమణి కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈనెల 23న ఈ చిత్రం విడుదల కానుంది.

prajamantalau daily pages (21-02-24)r_times of varha main (13-2).qxd 2/21/2024 1:56 AM Page 4



# త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి

### కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల ఫిబ్రవరి 20 ( ప్రజామంటలు):



జగిత్యాల కలెక్టర్ సమావేశ మందిరంలో మంగళవారం ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించిన అధికారులతో త్రాగునీరు, వైద్య ఆరోగం, వ్యవసాయం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి సరఫరా అందిచే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత మున్సిపల్, మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏయే ప్రాంతాలలో నీటి సమస్యలు ఉంటుందో ఆయా ప్రాంతాలలో అవసరమైన బోరు బావులు అద్దెపై ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మిషన్ భాగీరథ పైపులైన్ లీకేజిలను సవరించుకుంటూ ప్రతీ ఇంటికి నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని అన్నారు. బల్క్ నీటినీ ఆయా ట్యాంకులకు చేరే విధంగా ఏర్పాట్లు చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో బోర్లకు మరమ్మతులు చేయించాలని అవసరమైన పక్షంలో త్రాగునీటిని ఆయా బోర్ల నుండి సరఫరా చేసుకునేందుకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 78 గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్నట్లు స్థానిక ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యపై కలెక్టర్ స్పందించి ఆయా ప్రాంతాలలో త్రాగు నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిడ్ మానేరు, ఎస్సారెస్పీల నుండి సరఫరా అయ్యే త్రాగునీటికి ఆయా సోర్స్ లలో నీటి సామర్థ్యాన్ని మెయింటేన్ చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వచ్చే వేసవి కాలం నాటికి కావలసిన నీటినీ లెక్కిస్తూ సోర్స్ సామర్థ్యాన్ని నిల్వ చేయాలని అన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యం పై సమీక్షిస్తూ ధర్మపురి కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. 30 పడకలు గల ఆసుపత్రిలో 12 మంది డాక్టర్లు డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారని, ఇంకా సివిల్ పనులు నిర్వహిస్తున్నట్లు, అవసరమియన్ ఎక్విప్ మెంట్ కోసం కమీషనర్ కార్యాలయంకు లేఖలు రాయడం జరిగిందని జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యురాలు సుదీక్షణ వివరించగా, ఎక్విప్ మెంట్ సంబంధించిన లేఖలు తమకు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 50 పడకలు గల మాతా శిశు ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, బిల్లులు చెల్లింపులు కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొత్తగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి అవసరమైన భూమి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సబ్ సెంటర్ల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తీ చేయాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులకు కావలసిన ఎక్విప్ మెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, పల్లె దవాఖాన, బస్తీ దవాఖానకు కావాల్సిన పరికరాలు, ప్రహరి గోడ నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, ఇప్పటికే మంజూరైన పనులను ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపాల్టీని అన్ని రంగాల్లో ముందుంచాలి

### నూతన కమీషనరుకు శుభాకాంక్షలు తెలిపిన పేట భాస్కర్

కోరుట్ల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):



కోరుట్ల మున్సిపల్ నూతన కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన బట్టు తిరుపతిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ తో కలిసి పలు అంశాలపై చర్చించారు. పట్టణంలో పలు విభాగాలలో పని చేసిన అనుభవాలతో పట్టణాన్ని శుభ్రంగా తీర్చిదిద్దీ అక్రమ నిర్మాణాలపై కొరడా దులిపించాలని రాష్ట్రంలోనే కోరట్లను ప్రప్రథమ స్థానంలో నిలుపాలని కోరినట్లు పేట భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మణ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శనిగరపు రాజేష్, ఉపాధ్యక్షుడు శనిగరపు నరేష్, ప్రధాన కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, కోశాధికారి చిట్యాల ప్రభాకర్, నాయకులు చిట్యాల లచ్చయ్య, తాళ్లపల్లి రాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# 6వ వార్డులో సీసీ రోడ్ నిర్మాణానికై భూమి పూజ

మల్లాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):



మల్లాపూర్ మండల్ చిట్టాపూర్ గ్రామంలోని 6వ వార్డులో సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కొబ్బరికాయ కొట్టి మొదలుపెట్టడం జరిగింది. ఇట్టి సీసీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజురు చేయించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగరావు కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణా రావు కి హృదయ పూర్వక ధన్యవాదములు. సీసీ రోడ్ రావడం తో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎల్లల రాజేష్, మాజీ సర్పంచ్ కడకుంట్ల సాయి ,ఎంపీటీసీ మైస లక్ష్మి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాల్సని ప్రణయ్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంచురాల చిన్నరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్స్ కొత్తపెల్లి రంజిత్ రెడ్డి, ఎల్లల నారాయణ, గ్రామ సీనియర్ నాయకులు కంది బుచ్చిరెడ్డి, కొత్తపెల్లి రాజారెడ్డి,రాజేందర్ రెడ్డి, లింగారెడ్డి, బర్ల మల్లేష్, బాల్సని లక్ష్మి నారాయణ, గడ్డం లింగారెడ్డి, గుర్రపు మోహన్, కొత్తపెల్లి రాజశేఖర్, మట్ట సంజీవ్, నరేందర్, గంగారెడ్డి, బక్కూరి చింతామణి, మైస రఘు, నోముల మహేష్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ డమ్ విద్యాసంస్థలలో వీడ్కోలు సమావేశం

కొడిమ్యాల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):




కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో పదవ తరగతి మరియు తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజున నిర్వహించిన వీడ్కోలు పార్టీ వేడుకలలో విద్యార్థిని విద్యార్థుల పాటలు మరియు సాంస్కృతిక నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే వీరితోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సి.సి రోడ్డు పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):



కోరుట్ల మండలం లోని ఐలాపూర్ పైడి మడుగు, జోగన్ పల్లి గ్రామాలలో సి.సి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం పరిశీలించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ తోనే కోరుట్ల నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పన్నాల అంజిరెడ్డి సంజీవరెడ్డి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ, తాటికొండ బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు సహదేవ్, పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు జనార్ధన్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, పైడిమడుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యకల రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణమస్తు ప్రతిష్టాత్మక కార్యక్రమం

### కళ్యాణమస్తు ప్రతిష్టాత్మక కార్యక్రమం

### అక్షరాస్యత పెరిగింది..భరోసా కలిగింది

### మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి20:** కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం మన రాష్ట్రంలో గొప్ప ప్రెస్టీజియస్ పథకం అని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. వైఎస్సార్ , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో గౌరవ ప్రదంగా వివాహం నిర్వహించుకునేలా ఏర్పాటుచేసిన కార్యక్రమం అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమం జరుగుతుంటే ప్రతిపక్షాలు ఇప్పటికీ కళ్ళులేని కబోదుల్లా కళ్యాణమస్తు తీసేశారంటున్నారు, వారికి చెంపపెట్టు ఈ కార్యక్రమం అన్నారు. ఈ మధ్య బెంగళూరులో సామాజిక న్యాయంపై దక్షిణాది రాష్ట్రాలసమావేశం జరిగింది, ఈ కళ్యాణమస్తు కూడా చదువుకు లింక్ అయింది, అన్ని రాష్ట్రాల కన్నా మిన్నగా ఏపీలో నిరక్షరాస్యత తగ్గిందని చెప్పడంతో ప్రతి ఒక్కరూ మన రాష్ట్రాన్ని పొగిడారు. సీఎంగా మీరు చేస్తున్న ఈ గొప్ప విప్లవం సామాజిక విప్లవానికి తెరతీసింది. ఏపీ ప్రజానీకం దీనిని గమనించాలని కోరుకుంటున్నానని వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాఈ సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి జరిగిన వర్చువల్ సమావేశంలో మాట్లాడిన లబ్దిదారులు ఏమన్నారంటే... మాది నిరుపేద కుటుంబం, మాలాంటి నిరుపేద కుటుంబంలో ఆడపిల్లకు ఇంత సాయం చేస్తున్నందుకు మీకు చాలా ధన్యవాదాలు. అన్నా, నేను ఎస్సీని, పెళ్ళి చేయడం అంటే ఈ రోజుల్లో ఎంత భారమో అందరికీ తెలిసిందే, కానీ మీరు నేనున్నా మీకు తోడుగా అనే భరోసా కల్పించారు, మీరు అందరూ చదువుకునేలా చేస్తున్నారు, బాల్యవివాహాలు తగ్గుతున్నాయి, అక్షరాస్యత పెరుగుతుంది, మీ వల్లే ఇదంతా సాధ్యమవుతుంది, మీరు ప్రవేశపెట్టిన అనేక పథకాల వల్ల పేదలు ఆనందంగా ఉన్నారు, మా కుటుంబంలో మేం చాలా లబ్ధిపొందాం, మాకు పథకాలు అందాయి, మీరు ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ చాలా ఉపయోగపడుతున్నాయి, నాడు నేడు ద్వారా కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి చదువులు చెబుతున్నారు, స్కూల్స్ రూపురేఖలు మార్చేశారు, పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నారు.

# సమ్మక్క సారలమ్మ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### రామ కిష్టయ్య సంగన భట్ల

ధర్మపురి ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):

దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా, నవనార సింహ క్షేత్రాలలో నొకటిగా, రాష్ట్రంలో మిగుల ప్రాచుర్యము నొందిన ప్రాచీన పుణ్య గోదావరీ తీరస్థ తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ వేడుకలు వైభవోపే తంగా జరుగ నున్నాయి. ఈ నెల 21 నుండి 24 వరకు సాంప్రదాయ రీతిలో నిర్వహించనున్న ఉత్సవాలకై వంశపారంపర్య కార్యనిర్వాహక కమిటి గౌరవాధ్య క్షులు ఎ. నర్సయ్య, అధ్యక్షులు వొల్లెపు శంకర్, మరియు సభ్యులు, పూజారి వెంకటయ్య ఆధ్వర్యంలో, దేవస్థాన ఉత్సవ ఇంచార్జి దేవళ్ళ కిరణ్ పర్యవేక్షణలో జాతరా నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేశారు. గతంలో దేవాదాయ శాఖామాత్యులుగా ఉన్న బుగ్గారం చివరి శాసనస భ్యులు జువ్వాడి రత్నాకర్ రావు సహకారంతో జాతరా స్థలంలో బోరుబావిని ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నూతన రహదారికి సహకరించడం జరిగింది. ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహా రెడ్డి నేతృత్వంలో, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయాలు చోటు చేసు కోకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ధర్మపురి క్లస్టర్ ప్రభుత్వ ఆసుపత్రి పక్షాన, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తు న్నారు. భక్తులకు ఎలాంటి అసౌ కర్యాలు కలుగకుండా మున్సిపాలిటీ చైర్ పర్సన్ సత్తమ్మ, కమిషనర్, సిబ్బంది పర్యవేక్షణలో త్రాగునీటి తదితర వసతులు కల్పిస్తున్నారు.

### జాతర కార్యక్రమ వివరాలు:

శ్రీ సమ్మక్క సారలమ్మ, ధర్మపురి వారి జాతర మహోత్సవములు 21-02-2022 నుండి తేది 24-02-2022 వరకు అత్యంత వైభవముగా నిర్వహించ బడుతాయి.





### జాతర కార్యక్రమములు:

21 బుధవారము పొలిమేర బంధము, అంకమ్మ, లక్ష్మీదేవి, ఎల్లమ్మ, పంచ పాండవుల పూజ, పౌర్ణమి బుధవారము సాయంత్రం 6 గంలకు ఘట కుండలు, వనం గద్దె నిండుకొనుట రాత్రి 9-00 గం.లకు శ్రీ సారలమ్మ దేవత గద్దె నొండుకొనుట, 22న గురువారము తెల్లవారు ఝామున 4 గం.లకు శ్రీ సమ్మక్క దేవత గద్దె నిండుకొనుట, 23న శుక్రవారము రోజున పూజా కార్యక్రమములు, మొక్కు బడులు చెల్లించుట, పూజలు, 24న శనివారము సాయంత్రం 6 గం.లకు బలిహరణ, అమ్మవార్ల వన ప్రవేశము తదితర కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ ప్రత్యేకాధికారి కిరణ్ కుమార్, అధ్యక్షులు శంకర్ వివరించారు. కార్యక్రమాలలో భక్తులు అత్యధికంగా హాజరై ఉత్సవ వేడుకలను జయప్రదం చేయాలని చైర్మెన్ శంకర్, ఈఓ కిరణ్ విజ్ఞప్తి చేశారు.

# జెడ్పి చైర్ పర్సన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్మా నూతన కార్యవర్గం

జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):





తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గసభ్యులు జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ట్రస్మా సభ్యులకు తమ సహాయసహకారాలు ఎప్పుడు ఉంటాయని జెడ్పీ చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు, జనరల్ సెక్రెటరీ మహదేవ్, ట్రెజరర్ కృష్ణప్రసాద్ మరియు నూతన కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి "ప్రభుత్వ డిగ్రీ కళాశాల" లో చేరండి

కోరుట్ల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):





జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం (ఎన్.ఎస్.ఎస్.) ప్రోగ్రాం అధికారి మరియు డిగ్రీ కళాశాల అర్థశాస్త్రం సహాయ ఆచార్యులు కే. వేంకయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం రోజున ఉదయం జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఏ బీ. కాం కోర్సులు ఉన్నాయని, ఇవి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవం గల మరియు అన్ని అర్హతలు గల ఉపన్యాసకులు ఉన్నారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కే. వేంకయ్య జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ మాట్లాడుతూ, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దటాని మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బోధన మరియు బోధనేతర సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తోందన్నారు.గత కొన్ని సంవత్సరాల నుంచి పీ జీ కోర్సులతో పాటు ఇతర స్థాయిల్లో మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిలిచారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ ప్రశంసించారు.ఈ సందర్భంగా అర్థశాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కే.వెంకయ్య, స్థానిక కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్ లతో పాటు సిబ్బంది సంయుక్తంగా కళాశాలలో ప్రథమ సంవత్సరం హెచ్ ఈ సీ మరియు సీ ఈ సీ కోర్సుల్లో అత్యధిక మార్కులు పొందిన ఇర్ఫాన్ మరియు శ్రేయ అనే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.ఆనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరూ విధిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే చేరాలని, నాణ్యత గల బోధకులు ఉన్నారని, దాంతో విద్యా బోధన పటిష్టంగా ఉంటుందని వారు ప్రకటించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని అందువల్ల విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది సంతోష్ సరోజ, బాబులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

## విస్మరించేవారు శిక్షార్హులే ఆర్డీవో నక్క శ్రీనివాస్



**మెట్ పల్లి ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):** సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని, వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో నక్క శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మెట్ పల్లి ఆర్డీవో గా నక్క శ్రీనివాస్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీనివాస్ కు పుష్పగుచ్ఛంలు అందించి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సిటీజేన్స్ 2024 డైరీ అందజేశారు. అనంతరం ఆర్డీవో సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం మెట్ పల్లి డివిజన్ శాఖ ముద్రించిన 2024 సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్స్ క్యాలెండర్లను ఆర్డీవో శ్రీనివాస్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల కు రాష్ట్ర,జిల్లాల వ్యాప్తంగా సేవలు అందిస్తున్న రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ను,మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్ష,కార్యదర్శులు ఒజ్జెల బుచ్చి రెడ్డి,సౌడాల కమలాకర్ ను అభినందించారు. వయోవృద్ధుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని, వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష విధించే వీలుందన్నారు. .అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ తహసీల్దార్ గా జగిత్యాల జిల్లాలో పలు మండలాల్లో పని చేసి ఆదర్శ తహసీల్దార్ గా పేరు గాంచి,సిరిసిల్ల జిల్లా డి.ఆర్ డి.ఓ. అధికారిగా పనిచేసిన నక్క శ్రీనివాస్ మెట్ పల్లి ఆర్డీవో గా రావడం తో మెట్ పల్లి డివిజన్ ప్రజలకు చాలా మేలు జరుగుతున్నదని కొనియాడారు. మెట్ పల్లి డివిజన్ లో సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ల ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వయోధికులకు సేవలు అందిస్తు న్నారని, ఎవరైనా వయోవృద్ధ తల్లిదండ్రులు తమ సమస్యల పరిష్కారం కోసం వారు తోడ్పాటు నిస్తారని, గతంలో డివిజన్ లో పరిష్కారం అయిన కేసులను వివరించారు. తమ రాష్ట్ర అసోసియేషన్ ప్రభుత్వం గుర్తింపు పొందిందని, ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాల ని కోరారు. తమ జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమానికి మంజూరు కు కృషి చేసిన తాజా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,, ఎం.డి.యాకూబ్,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, స్వామి, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 25న కవన తీగ పుస్తక ఆవిష్కరణ పోస్టర్ విడుదల

**జనగామ ఫిబ్రవరి 20 ( ప్రజామంటలు):** కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 25న జనగామలో యువ కవి, సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్ కలం నుండి జాలువారిన కవన తీగ పుస్తక ఆవిష్కరణ పోస్టర్ విడుదల చేశారు. మంగళవారం గణేష్ వాడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం ముందు పోస్టర్ విడుదల చేశారు. కవులు కళాకారుల ఐక్య వేదిక, స్వేచ్ఛ పబ్లికేషన్స్ జేఎస్కే ట్యూన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విజయ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయికిరణ్ 26వ జన్మదినం పురస్కరించుకొని కవన తీగ పుస్తక ఆవిష్కరణతో పాటు నేటికి 15 లక్షల వ్యూస్ దూసుపోతున్న గుమ్మడిల్ల ఎక్సలెన్సీ అవార్డ్స్ ప్రధానం,విద్యా, సాహిత్య సంగీత కళా రంగాలలోని గురువులకు ఆత్మీయ సత్కారం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విరసం కవి శాఖమూరి రవి, ప్రముఖ సినీదర్శకులు తాళూరి రాజ్ హాజరౌతున్నారని, అలాగే వివిధ జిల్లాల నుండి యుట్యూబ్ ఫేం సింగర్ యాక్టర్స్ వస్తున్నారని తెలిపారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో కవి చిలుమోజు సాయికిరణ్, జి.కృష్ణ, సాంబరాజు యాదగురి, లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి,అయిలా సొమనర్సింహచారి,పొట్లబత్తిని భాస్కర్, దిగోజు నర్సింహచారి, దిగోజు సాంబచారి, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## నేడే “మేడారం జాతర ప్రారంభం”

### అన్ని దారులు మేడారం వైపే తరలి వెళ్తున్న జనం



**జగిత్యాల ఫిబ్రవరి 20 ( ప్రజామంటలు):** మాఘ శుద్ధ పున్నమి వెన్నెల్లో సమ్మక్క సారక్క దేవతలు గద్దెలపై కొలువుదీరే ఘడియలు అసన్నమవుతున్నాయి. ఇప్పుడు అన్ని దారులు మేడారం వైపే దారి తీస్తున్నాయి. వనం జనంతో నిండిపోతోంది. ఇక రేపటి నుంచి మేడారం జాతర ప్రారంభం కానుంది. మేడారం జనగుడారంగా మారి పోయింది. భక్త కోటి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసే మాఘ శుద్ధ మంచి ఘడియలు వచ్చేశాయి. ఆదివాసీ ఆచార సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే మహా జాతర కోసం మేడారం ముస్తాబయింది. ఈ నెల 21 నుంచి 24 వరకు జాతర నిర్వహిస్తున్నారు. మొదటి రోజు 21వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు కన్నేపల్లి నుంచి సారలమ్మను, కొత్తగూడ మండలం పూనుగుండ్ల నుంచి పగిడిద్దరాజును, తాడ్వాయి మండలం కొండాయి నుంచి గోవిందరాజును గద్దెల పైకి తీసుకు వచ్చి ప్రతిష్టిస్తారు. ఇక 22వ తేదీన సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి ఆదివాసీ ఆచార సంప్రదాయాల ప్రకారం తీసుకువచ్చి ప్రతిష్టిస్తారు. శుక్రవారం దేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం దేవతలు వనప్రవేశం చేస్తారు. ఈ నాలుగు రోజులు మేడారం జనారణ్యంగా మారిపోతుంది. సమ్మక్క, సారలమ్మ ఆగమనంతో మొదలుకొని దేవతలను గద్దెల వద్ద ప్రతిష్టించడం, వన దేవతల పూజలు, వన ప్రవేశం వంటి ఘట్టాలు అత్యంత ఆసక్తికరంగా సాగుతాయి.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ బి.ఎస్. లత





**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):** ఈ నెల 28 నుండి మార్చి 14 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. మంగళవారం రోజున కలెక్టర్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరాల వార్షిక పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు 14,542 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నరని, ఇందులో 12400 మంది జనరల్, 2142 వొకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మొదటి సంవత్సరంలో 5717, రెండవ సంవత్సరంలో 6683 మంది,వొకేషనల్ కోర్సులో మొదటి సంవత్సరంలో 949, రెండవ సంవత్సరంలో 1193 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతీ కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటుచేయాలని, 144 సెక్షన్ విధించాలని, పరీక్ష సమయంలో జీరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందో బస్తు ఏర్పాటుచేయాలనీ, పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అగ్నిమాపక ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఏర్పాట్లు పరిశీలించాలని అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు. ఇన్విజిలేటర్ ల కోసం అవసరమైన ఉపాధ్యాయులను డిప్యూట్ చేయాలని విద్య శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే వారంలోగా విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులుగా చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి ముందే ఆర్టీసి బస్సులను రీ షెడ్యూల్ చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి నారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికకు ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్

**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ నియామక ప్రక్రియకు ఫిబ్రవరి 28న ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ ద్వారా నియమించబడిన ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించాల్సిందిగా ఉత్తర్వులు. స్పెషల్ ఆఫీసర్ కౌన్సిల్ సభ్యులతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించేందుకు ఫిబ్రవరి 24వ తేదీ లోపు మున్సిపల్ కార్యాలయం అధికారులకు సమాచారం. చైర్పర్సన్ నియామక ప్రక్రియకు సంబంధించి ఫిబ్రవరి 28 న ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎపిలో మూడు రాజ్యసభ సీట్లు ఏకగ్రీవం

### ముగ్గురు వైసిపి అభ్యర్థులు ఎన్నిక

**అమరావతి,ఫిబ్రవరి20:** రాజ్యసభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని మూడు రాజ్యసభ స్థానాలను వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి నామినేషన్లు వేయగా, పోటీగా ఎవరూ నామినేషన్లు వేయలేదు. దీంతో ఈ ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ మూడు స్థానాల గెలుపుతో.. వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య 11కు చేరుకుంది. ఏకగ్రీవమైన రాజ్యసభ సభ్యులకు ఎన్నికల అధికారులు ధృవ పత్రాలను అందించనున్నారు. తాజా ఎన్నికలతో రాజ్యసభ లో టీడీపీ జెండా మాయమయినట్టయింది. పార్టీ ఏర్పడిన 41 ఏళ్ల తర్వాత రాజ్యసభలో టీడీపీ సభ్యులు లేని పరిస్థితి వచ్చింది. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ దీనస్థితికి ఇది నిదర్శనం. తన పార్టీకి బలం లేకున్నా.. చివరి వరకు ఓటుకు కోట్లు ఫార్ములా నమ్ముకున్న చంద్రబాబు.. ఆ ఎత్తులు పని చేయకపోవడంతో ఎన్నికల్లో అభ్యర్థిని దించే పని చెయ్యలేదు.

## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

### జెడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్

**చిగురుమామిడి ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):**



రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాస మధుసూదన్ ను స్థానిక జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ కోరారు. తాగునీటి సమస్య నివారణ చర్యల నిమిత్తం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జడ్పిటిసి సభ్యులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ తో సమావేశమై నీటి సమస్యపై చర్చించారు. మండల ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ త్రాగునీటి సమస్యలు రావద్దని, ఆయా గ్రామాల్లో ముందస్తుగానే సమస్యలను గుర్తించాలన్నారు. మిషన్ భగీరథ, గ్రామీణ నీటి పారుదల శాఖా అధికారులు నీటి సరఫరా, పైప్ లైన్లు నిర్వహణలో శ్రద్ద వహించాలన్నారు. సర్పంచుల పదవీ కాలం పూర్తయి, ప్రత్యేక అధికారుల నియామకం తర్వాత మండల సమావేశం నిర్వహించలేదని, తక్షణమే సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు, అధికారులు హరితహారంలో నాటిన మొక్కలను ఎండిపోకుండా కాపాడాలన్నారు. నిధుల విషయములో ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, గ్రామ పంచాయితీ నిధులతో పాటు మంత్రి గారు ప్రత్యేక నిధులు కేటాయిస్తారని హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో జడ్పీటిసి సభ్యులతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ కుమార్ కాంగ్రెస్ నాయకులు గునుకుల రాజేశ్వర్ రెడ్డి, చెల్పురి విష్ణుమాచారి, సుపరిండెంట్ ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

## మున్సిపల్ బడ్జెట్‌ను చైర్పర్సన్ ఎన్నిక తరువాత పెట్టాలి

### 35 వ వార్డ్ కౌన్సిలర్, హనుమండ్ల జయశ్రీ

**జగిత్యాల ఫిబ్రవరి 20 ( ప్రజామంటలు):**



మున్సిపల్ లో ఖాళీ ఉన్న చైర్మన్ పదవి ఎన్నిక కొరకు 28వ తేదిన ఎలక్షన్ అదికారి సమక్షంలో ఎన్నిక జరపాలని ఎలక్షన్ కమీషన్ నోటీస్ ఇచ్చినందున, ఈ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేసి, చైర్మన్ ఎన్నిక జరిపిన తరువాత కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం పెట్టాలని, 35 వ వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ కలెక్టరు ను కోరారు. సభ్యులందరు హాజరు కావాలని పూర్తి స్థాయిలో చర్చ జరగాలి అంటే సమావేశం 11.00 గంటలకు ఎర్పాటు చేయాలి అప్పుడే పూర్తిస్థాయి లో చర్చ జరిగే అవకాశం కూడ ఉంటుంది. మరియు “ సమ్మక్క సారక్క “ జాతర కూడ జరుగుతున్న దృష్ట్యా కొంత మంది జాతరకు పోయే అవకాశం ఉన్న దృష్ట్యా కొత్త చైర్మన్ ఎన్నిక అయిన తరువాతనే బడ్జెట్ సమావేశం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## పాత్రికేయులపై దాడి దారుణం, ఖండన

**కాగజ్ నగర్ ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):** ప్రజలకు ప్రభుత్వాలకు మద్య వారదులుగా పనిచేసే పాత్రికేయలపై దాడులు అమానుషం. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ పై కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం ఆయన ఆసుపత్రిలో చావుబతుకుల లో ఉన్నట్టు, చికిత్స పొందుతున్న విషయం తెల్సిందే, ఇలాంటి దాడులను సమాజం, మేధావులు, ప్రజలు ఖండించి పాత్రికేయ మిత్రులను కాపాడుకోవాలని, ఏ రాష్ట్రంలో జరిగినా ఖండించాలని పాత్రికేయ మిత్రులకు మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణా ఉద్యమకారులు, సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ పిలుపునిచ్చారు, ఈసందర్భంగా నాయకులు బావండ్ల పెల్లి నర్సయ్య, కలికోట రమణయ్య, ఎఎస్ఆర్ మూర్తి, నారాయణ, వాహబ్, యెల్లాగౌడ్ గౌడ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నవదుర్గ పీఠక్షేత్రంలో గాయత్రి, మృత్యుంజయ హెూమం, సామూహిక కుంకుమార్చనలు







**జగిత్యాల ఫిబ్రవరి 20 (ప్రజామంటలు):** జగిత్యాల పట్నంలోని గోవిందు పల్లె శివారులో గల శ్రీ నవదుర్గ పీఠ క్షేత్రంలో 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీ గాయత్రి, మృత్యుంజయ హెూమాలు నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమార్చనలు కొనసాగాయి. నంబి వేణుగోపాలాచార్య కౌశిక కార్యక్రమ విశిష్టతను తెలియజేశారు. వైదిక క్రతువులు సభాపతి తిగుళ్ల విషు శర్మ, సిరిసిల్ల మధుసూదన్ శర్మ ,తిగుళ్ల నాగరాజు శర్మ, జన్మంచి భరత్ శర్మ నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు తిలకించి నేత్రానంద భరితులయ్యారు. ఈ సందర్భంగా పీఠక్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారి నామస్మరణతో పీఠక్షేత్రం మార్మోగింది. ఈ కార్యక్రమంలో శ్రీ నవ దుర్గా సేవా సమితి కార్యవర్గము భక్త బృందం పాల్గొన్నారు.




## కొత్త పూజాను చూస్తారంటున్న హెగ్డే

గత ఏడాది ఏప్రిల్‌లో విడుదలైన సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీకి జాన్' తర్వాత పూజా హెగ్డే సినిమా ఒక్కటి కూడా విడుదల కాలేదు. దాదాపు ఏడాది నుంచి తమ అభిమాన తార వెండితెరపై కనిపించకపోవడం పూజా అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్న అంశం. అయితే.. ఈ బాధ ఈ ఏడాది అక్టోబర్ 11 వరకేనని, ఆరోజు షాహిద్‌కపూర్‌తో తాను నటిస్తున్న 'దేవ' విడుదల కానున్నదని, అందులో కొత్త పూజాని చూస్తారని మంగళూరు భామ పూజా హెగ్డే అంటున్నారు. తన కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను 'దేవ'లో చేస్తున్నట్టు పూజ చెప్పారు. ఓ హై ప్రొ÷ల్ కేస్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుందని, కథనం షాక్‌కు గురిచేస్తుందని, తన పాత్ర తీరుతెన్నులు ఆడియన్స్‌ని షాక్‌కి లోనుచేస్తాయని పూజా తెలిపారు.

## పాత జ్ఞాపకాలు అమోఘం

### బికినీ ఫోటోలను విడుదల చేసిన ఇలియానా



గోవా బ్యూటీ ఇలియానాకు బీచ్ అన్నా, బాత్ టబ్ అన్నా ప్రాణం. కుదిరితే బీచ్ దగ్గర విహరిస్తుంటుంది. లేదా ఇంట్లో ఉన్న బాత్ టబ్‌నే బీచ్ గా భావిస్తూ నీటితో ఆడుత ుంటుంది. కెరీర్ బిగినింగ్ నుంచి జీరో సైజ్ బాడీని మెయినటెన్ చేస్తున్న కథానాయిక ఈమె. గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీని ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం అమ్మతనాన్ని ఆస్వాదిస్తోంది. తాజాగా ఇలియానా పోస్ట్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె గర్భవతిగా ఉన్న సమయంలో బికినీ ధరించి బాత్రూమ్‌లో దిగిన ఫొటో ఒకటి ఇన్స్టాలో షేర్ చేసింది. ఈ మిర్రర్ సెల్ఫీ బ్లాక్ అండ్ వైట్‌లో ఉండటం విశేషం. బ్లాక్ బికినీలో ఓ చేత్తో తన బేబీ బంప్‌ను చూపిస్తూ సెల్ఫీ దిగింది. 'ఏడాది కిందట. నాలుగు నెలల ప్రెగ్నెంట్‌గా ఉన్న సమయంలో ఇలా' అనే క్యాప్షన్‌తో ఇలియానా ఈ ఫొటో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం తన పార్టనర్‌తో అమెరికాలో ఉన్న ఆమె గర్భవతిగా ఉన్నప్పటి ఫొటోలు చూసుకుంటూ ఆ జ్ఞాపకాలను నెమరువేసుకుంటోంది. ఆమె ఈ మధ్య తన పార్ట్‌నర్ మైఖేల్ డోలాన్‌తో కలిసి వాలెంటైన్స్ డే సెలబ్రేట్ చేసుకుంది. ప్రస్తుతం ఇలియానా హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.



## గుండెపోటుతో నటుడు రుతురాజ్‌సింగ్ మృతి

చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. టెలివిజన్ నటుడు రుతురాజ్ సింగ్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఆయన వయసు 59. ఈ విషయాన్ని ఆయన సన్నిహితులు ధృవీకరించారు. అనారోగ్యం కారణంగా ఇటీవలే ఆసుపత్రిలో చేరిన రుతురాజ్ కోలుకుని ఇంటికి వచ్చాడని, అయితే ఆయన మరోసారి అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించేలోపే గుండెపోటుతో ప్రాణాలు విడిచినట్లు వెల్లడించారు.

# ఫర్హాన్ అక్తర్ డాన్ 3లో కియారా



రామ్ చరణ్ తో 'గేమ్ చెంజర్' సినిమా చేస్తున్న బాలీవుడ్ నటి కియారా అద్వానీ ఇప్పుడు మరో పెద్ద ఛాన్స్ కొట్టేసింది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ తీయబోయే 'డాన్ 3' సినిమాలో కియారా అద్వానీ చేస్తున్నట్టుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఇందులో రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటిస్తుండగా, అతనికి జోడీగా కియారా అద్వానీ చేస్తున్నట్టుగా చిత్ర నిర్వాహకులు ప్రకటించారు. ఇది ఇంతకు ముందు తీసిన 'డాన్' సినిమాకి రెండో సీక్వెల్ గా రావటం విశేషం. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ సామాజిక మాధ్యమం ద్వారా ఈ విషయాన్ని చెపుతూ, మా డాన్ యూనివర్స్‌కి స్వాగతం అంటూ కియారా అద్వానీ కి చెప్పారు. కియారా మొదటిసారిగా రణవీర్‌సింగ్‌తో ఈ సినిమాలో నటిస్తున్నారు, ఇంతకు ముందు ఆమె రణవీర్ సింగ్ తో చెయ్యలేదు. ఇంతకు ముందు వచ్చిన రెండు సినిమాలలో షా రుఖ్ ఖాన్, ప్రియాంక చోప్రా నటించారు, ఇప్పుడు రణవీర్ సింగ్ ఈ మూడో సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నారు.ఇది ఒక యాక్షన్ సినిమాగా తెరకెక్కనుందని అంటున్నారు, ఇందులో కియారా అద్వానీ ఒక యాక్షన్ పాత్రలో కనిపించ నున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కియారా ఇంకో యాక్షన్ సినిమాలో కూడా నటిస్తున్నారు. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిపి నటిస్తున్న 'వార్ 2'లో కూడా కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. ఇంతవరకు యాక్షన్ పాత్రలు చెయ్యని కియారా ఇప్పుడు ఈ 'డాన్ 3', 'వార్ 2' లతో, యాక్షన్ జానర్‌లో కూడా తన ప్రతిభ చూపించుకోవడానికే అవకాశం దక్కింది. అలాగే తెలుగులో 'గేమ్ చెంజర్' లో రామ్ చరణ్ పక్కన నటిస్తోంది. దీనికి శంకర్ దర్శకుడు. ఈ సినిమా తెలుగుతో పాటు అన్ని భాషల్లో విడుదలవుతోంది.

# బాబు నెం1 బుల్ షిట్ గయ్




## 8న విడుదలకు సన్నాహాలు

బిగ్ బాస్ ఫేం, యంగ్ ట్యాలెంటెడ్ అర్జున్ కళ్యాణ్, కుషితకల్లపు హీరో హీరోయిన్స్‌గా లక్ష్మణ వర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బాబు నెం1 బుల్ షిట్ గయ్'. డీడీ క్రియేషన్స్ బ్యానర్ పై దండు దిలీప్ కుమార్ రెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మార్చి 8న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్ ను బేబీ చిత్ర నిర్మాత ఎస్. కె. ఎన్ , దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత వివేక్ కూచిభొట్ల విడుదల చేశారు. సాయిరాజేష్ మాట్లాడుతూ 'ఈ సినిమా ట్రైలర్ అద్భుతంగా అనిపించింది. ఒకే ట్రైలర్ లో విభిన్న ఎమోషన్స్ ని చూపించడం బావుంది. సినిమాకి చాలా మంచి పాజిటివ్ బజ్ వుంది. అర్జున్ కళ్యాణ్ లో ఎప్పుడూ ÷ర్ తో ఉంటాడు. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరారు. హీరో అర్జున్ కళ్యాణ్ మాట్లాడుతూ : యూనిక్ కాన్సెప్ట్ తో థ్రిల్లర్, డ్రామాగా రూపొందిన చిత్రమిది. చాలా కష్టపడి మూడు భాషల్లో ఈ సినిమా చేశాం. ఈ ప్రాజెక్ట్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళుతుందని నమ్ముతున్న. చాలా డిఫరెంట్ గా చేశాం. ప్రేక్షకుల తప్పకుండా ఆదరించాలి' అని అన్నారు. అర్జున్ కళ్యాణ్, కుషితకల్లపు చాలా హార్డ్ వర్క్ చేశారు. మంచి సినిమా అవుతుందని దర్శకుడు లక్ష్మణ వర్మ అన్నారు.

## ఆకట్టుకుంటున్న ఆపరేషన్ వాలెంటైన్ ట్రైలర్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్ శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో మానుషి చిల్లర్ హీరోయిన్‌గా నటించింది. భారత వైమానిక దళ ధైర్య సాహసాలు, త్యాగాలను ఆవిష్కరిస్తూ యథార్థ సంఘటనల ఆధారంగా 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రాన్ని తెరకెక్కించారు. మార్చి 1వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ట్రైలన్‌ను విడుదల చేసింది తెలుగులో ఈ మూవీ ట్రైలర్‌ను టాలీవుడ్ పవర్ స్టార్ రామ్ చరణ్ విడుదల చేయగా.. హిందీలో సల్మాన్ ఖాన్ రిలీజ్ చేశారు. రామ్ చరణ్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేస్తూ తన తమ్ముడు వరుణ్ తేజ్‌పై ప్రశంసలు కురిపించారు. 'ఎప్పుడూ ప్రయోగాలు చేస్తూ గర్వించేలా చేస్తుంటావ్. ఈ సారి ఇండియా అంతా గర్వపడే సినిమా చేశావ్' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ట్రైలర్‌లోని సీన్లు, విజువల్స్, యాక్షన్ సీన్స్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. ఎయిర్‌ఫోర్స్ అధికారిగా వరుణ్ తేజ్ చేసిన సాహసాలు ఈట్రైలర్‌లో కళ్లకు కట్టినట్లు చూపించారు. ముఖ్యంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ శిబిరంపై జరిగిన దాడిన, తర్వాత భారత వైమానిక సైన్యం తిరుగుబాటు వంటి సన్నివేశాలతో ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా ఉంది. ఈ చిత్రంలో వరుణ్ ఐఏఎఫ్ అధికారిగా నటిస్తుండగా, రాడార్ ఆఫీసర్‌గా మానుషి చిల్లర్ కనిపించనుంది. మంచినటిగా గుర్తింపు తెచ్చుకున్న రుహానీశర్మ కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్, రినైసన్స్ పతాకాలపై సందీప్ ముద్దా ఈ చిత్రాన్ని నిర్మించారు.



## నేడు గోవాలో నటి రకుల్ పెళ్లి

### హాజరు కానున్న పలువురు ప్రముఖులు

గత రెండేళ్లలో బాలీవుడ్‌లో ఎన్నో సెలబ్రిటీల పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఆ జాబితాలో చేరనుంది. హీరో, ప్రొడ్యూసర్ అయిన జాకీ భగ్నానీని రకుల్ ప్రేమించి పెళ్లి చేసుకోనుంది. ఫిబ్రవరి 21న గోవాలో రకుల్, జాకీ డెస్టినేషన్ వెడ్డింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక దానికోసం రెండు రోజుల ముందే అక్కడికి చేరుకున్నారు. రకుల్, జాకీ.. ఇద్దరికీ బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. అందుకే హిందీ సినీ పరిశ్రమలో వీరిద్దరికీ క్లోజ్ అయిన నటీనటులు ఈ వివాహానికి హాజరు కానున్నారు. అంతే కాకుండా ఒక సీనియర్ నటి ఈ పెళ్లిలో డ్యాన్స్ చేయడంతో పాటు తనకు కాబోయే భార్య రకుల్‌కు ఒక స్పెషల్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేశాడట జాకీ. రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ మూడేళ్ల క్రితం తమ ప్రేమ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. అప్పటినుండి వీరి పెళ్లి ఎప్పుడా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. చివరగా గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది అని రూమర్ మొదలయ్యింది. అది రూమర్ కాదు.. నిజమే అని కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ పెళ్లిలో తనకు కాబోయే భార్య రకుల్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్‌ను లాన్ చేశాడట జాకీ భగ్నానీ. అక్కడ తన కోసం పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నాడని సమాచారం. లవ్ స్టోరీపై ఒక ప్రత్యేకంగా పాటను రాయించాడట జాకీ. మయూర్ పూరీ అనే రైటర్‌తో రకుల్, తన ప్రేమకథను 'బిన్ తేరే' అనే పాటను తయారు చేయించాడట. ఈ పాటపై పెళ్లిలో జాకీ స్పెషల్ పెర్ఫార్మెన్స్ ఉంటుందని సమాచారం. బిన్ తేరే' పాటకు తనిష్క్ బాగ్చీ సంగీతాన్ని అందించగా.. జాహ్రహ్ ఎస్ ఖాన్, రోమిలతో పాటు జాకీ స్వయంగా దీనిని పాడాడు. 'రకుల్ కోసం రాయించిన ఈ పాట కోసం జాకీ తన ప్రాణం పెట్టాడు. ఇది పెళ్లిలో ముఖ్యమైన ఘట్టం కానుంది. తనకు గుర్తుండిపోయే గిఫ్ట్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ ఐడియాతో ముందుకొచ్చాడు. ఈ పాట వారి ప్రేమకథను సెలబ్రేట్ చేసే విధంగా ఉంటుంది' అని జాకీ సన్నిహితులు రివీల్ చేశారు. దీంతో పాటు పెళ్లికి వచ్చిన గెస్టులకు కూడా స్పెషల్ పర్ఫార్మెన్స్‌లు ఉండనున్నాయి. సీనియర్ నటి శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి రకుల్, జాకీల పెళ్లిలో పెర్ఫార్మ్ చేయనున్నట్టు సమాచారం. లక్ష్మి మంచు, ప్రగ్యా జైస్వాల్, అజయ్ దేవగన్.. ఇలా ఎందరో సెలబ్రిటీలు రకుల్, జాకీల పెళ్లిలో సందడి చేయనున్నారు. పెళ్లి పనుల కోసం గోవాకు బయల్దేరే ముందు ముంబాయ్‌లోని సిద్ధి వినాయకుడి ఆలయాన్ని సందర్శించుకుంది ఈ జంట. దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి కూడా. 2021లో ముందుగా వీరి ప్రేమ గురించి బయట పెట్టారు.రకుల్, జాకీ. అప్పటినుండి ఇప్పటివరకు వీరుపెద్దగా బయట కలిసి కనిపించకపోయినా.. సందర్భం వచ్చినప్పుడల్లా సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరికి ఉన్న ప్రేమను బయటపెడుతూనే ఉన్నారు. గోవాలో జరగనున్న డెస్టినేషన్ వెడ్డింగ్‌లో కొందరు సినీ సెలబ్రిటీలతో పాటు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొనున్నారు.

## నాలుగో టెస్ట్‌కు టీమిండియా సన్నద్ధం

**బూమ్రాకు విశ్రాంతిని ఇచ్చే యోచన**




**రాంచి,ఫిబ్రవరి 20:** ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టుకు భారత జట్టులో రెండు మార్పులు జరుగనున్నాయి. ఈనెల 23న రాంచిలో ప్రారంభమయ్యే మ్యాచ్‌లో ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశముంది. అయిదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో బుమ్రా అత్యధిక వికెట్ల (17)తో సత్తాచాటాడు. రెండో టెస్టులో ఒంటిచేత్తో జట్టుకు విజయాన్ని అందించాడు. గాయం కారణంగా రెండు, మూడు టెస్టులకు దూరమైన కేఎల్ రాహుల్ నాలుగో మ్యాచ్‌కు అందుబాటులో ఉండనున్నాడు. 'భారత జట్టు మంగళవారం రాంచి బయల్దేరింది. బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశముంది. రాహుల్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధిస్తున్నాడు. రాంచి టెస్టుకు అతను అందుబాటులో ఉండొచ్చు' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

## బౌలింగ్ భారంతో బ్యాటింగ్‌లో విఫలం

**జోరూట్ వైఫల్యంపై మార్క్ బుచర్**

లండన్,ఫిబ్రవరి 20




బౌలింగ్ భారం పెంచడం వల్లే జోరూట్ బ్యాటింగ్‌లో విఫలమవు తున్నాడని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మార్క్ బుచర్ అభిప్రాయపడ్డాడు. భారత్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో రూట్ ఇప్పటివరకు ఆరు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 77 పరుగులే సాధించాడు. 100 ఓవర్లకు పైగా బౌలింగ్ చేశాడు. అత్యుత్తమ బ్యాటర్‌ను ఆల్‌రౌండర్‌గా మార్చి ప్రధాన బౌలర్ల కంటే ఎక్కువ ఓవర్లు వేయించినపుడు బ్యాటింగ్‌లో అతడు విఫలమైతే ఆశ్చర్యపోకండి. ఫాస్ట్ పిచ్‌లపై ఆడేటప్పుడు ఇంగ్లాండ్‌కు జోరూట్ రూపంలో ఒక్క స్పిన్నర్ ఉంటే చాలు అని ఒకప్పుడు కొందరు మాట్లాడారు. అప్పుడు సైతం నేను ఖండించాను. ఒక బ్యాటర్‌పై బౌలింగ్ భారం ఎక్కువగా పడితే బ్యాట్‌తో ఆశించిన ఫలితాలు రావు' అని మార్క్ బుచర్ అన్నాడు. ఈ సిరీస్‌లో టాస్ ఎక్కువగా భారత్‌కే అనుకూలించిందని, మొదట బౌలింగ్ చేయాల్సి వచ్చినపుడు మరింత మెరుగైన బౌలర్లు ఉండాలన్నాడు. 'ప్రధాన స్పిన్నర్ జాక్ లీచ్ గాయంతో వైదొలిగాడు. భారత్‌లో స్పిన్‌కు సహకరించే పిచ్‌లపై అనుభవజ్ఞుడైన స్పిన్నర్ లేకుండా ఆడటం మూర్ఖత్వమే. రెహాన్ అహ్మద్, హార్ట్‌లీ బాగా ఆడారు. కానీ బౌలింగ్ చేసే సమయంలో రెండో, నాలుగో ఇన్నింగ్స్‌లో మాత్రమే కాకుండా మొదటి, మూడో ఇన్నింగ్స్‌లోనూ ప్రభావం చూపాలి. జోరూట్ లాంటి పార్ట్‌టైం స్పిన్నర్‌కు ప్రధాన స్పిన్ బాధ్యతలు అప్పగిస్తే నష్టపోతాం. ఈ సిరీస్‌లో భారత్ ఫేవరెట్‌గా మారడానికి ఇదే ప్రధాన కారణం' అని అన్నాడు. పార్ట్‌టైమ్ స్పిన్నరైన రూట్‌కు భారత్‌లో మెరుగైన బౌలింగ్ రికార్డు ఉంది. ఇంగ్లాండ్ బౌలింగ్ లైన్‌అప్‌లో అనుభవలేమి వల్ల కెప్టెన్ స్టోక్స్ అతడిపై ఎక్కువగా ఆధారపడుతున్నాడు. హైదరాబాద్‌లో జరిగిన మొదటి టెస్టులో 5 వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ విజయంలో జోరూట్ కీలక పాత్ర పోషించాడు.

## శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగా రికార్డు

**టీ20 క్రికెట్‌లో వంద వికెట్లు సాధించిన బ్యాటర్**




**కొలంబో,ఫిబ్రవరి 20:** శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగా టీ20 క్రికెట్‌లో రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు తీసిన రెండో శ్రీలంక బౌలర్‌గా నిలిచాడు. అతనికంటే ముందు లసిత్ మలింగా 76 టీ20ల్లో ఈ ఫీట్ సాధించగా హసరంగా కేవలం 63 మ్యాచుల్లోనే 100 వికెట్లు సాధించాడు. దీంతో మలింగాను అధిగమించి వేగంగా 100 వికెట్లు తీసిన శ్రీలంక బౌలర్‌గా అవతరించాడు. అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భాగంగా ఫిబ్రవరి 19న జరిగిన రెండో టీ20లో రెండు వికెట్లు పడగొట్టిన హసరంగా మొత్తం 101 వికెట్లతో నిలిచాడు. అంతర్జాతీయ ఆటగాళ్లలో అఫ్గనిస్థాన్ బౌలర్ రషీద్‌ఖాన్ 53 మ్యాచుల్లోనే ఈ రికార్డు నెలకొల్పి ప్రస్తుతం వేగంగా 100 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా కొనసాగు తుండగా హసరంగా రెండో స్థానంలో నిలిచాడు. ఇప్పటివరకు 11 మంది ఆటగాళు టీ20ల్లో 100 వికెట్ల మైలురాయిని చేరుకున్నారు.

# కోహ్లీని వదలని డీప్ ఫేక్ భూతం

**బెట్టింగ్ యాప్‌ను ప్రచారం చేస్తున్నట్టుగా వైరల్**




**ముంబై,ఫిబ్రవరి 20:** డీప్‌ఫేక్ ఫొటోలు, వీడియోల కట్టడికి ఓ వైపు కేంద్రం, మరోవైపు సామాజిక మాధ్యమ సంస్థలు చర్యలు చేపడుతున్నా.. నకిలీల బెడద తప్పట్లేదు. తాజాగా టీమ్‌ఇండియా మాజీ సారథి, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కి సంబంధించిన డీప్‌ఫేక్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఓ బెట్టింగ్ యాప్‌ను అతడు ప్రచారం చేస్తున్నట్లు అందులో ఉండటం గమనార్హం. ప్రముఖ టీవీ ఛానల్ లైవ్ న్యూస్ కార్యక్రమంలో కోహ్లీ యాడ్‌ను ప్రసారం చేసినట్లు సైబర్ కేటుగాళ్లు ఈ వీడియోను సృష్టించారు. గతంలో కోహ్లీ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియో క్లిప్‌ను మార్ఫింగ్ చేసి.. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు రూపొందించారు. తక్కువ పెట్టుబడితో సులువుగా ఎక్కువ డబ్బులు ఎలా సంపాదించవచ్చో క్రికెటర్ చెబుతున్నట్లుగా అందులో ఉంది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. అది నకిలీదని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీనిపై కోహ్లీ ఇంకా స్పందించలేదు. ఈ మధ్యకాలంలో సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు తీవ్ర కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఇటీవల క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ కూడా ఓ గేమింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు నకిలీ వీడియో వైరల్ అవగా, దాన్ని ఆయన ఖండించారు. వీడియోలో ఉన్నది తాను కాదంటూ స్పష్టతనిచ్చారు. టెక్నాలజీని ఇలా విచ్చలవిడిగా దుర్వినియోగం చేయడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి వీడియోలు, ప్రకటనలు, యాప్‌లు ఎక్కడ కన్పించినా వెంటనే సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేయండి. సామాజిక మాధ్యమాలు అప్రమత్తంగా ఉంటూ ఈ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి. నకిలీ సమాచారం, డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని అరికట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవడం అత్యవసరం అని సచిన్ పోస్ట్ చేశారు. అంతకుముందు సచిన్ కుమార్తె సారా తెందూల్కర్ డీప్‌ఫేక్ ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. ఇక సినీ తారలు రష్మిక, కత్రినాకైఫ్ మార్ఫింగ్ వీడియోలు కలకలం సృష్టించాయి. దీన్ని కేంద్రం తీవ్రంగా పరిగణించింది. అవసరమైతే ఇందుకోసం కొత్త చట్టం తీసుకొస్తామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ వెల్లడించారు.

# యశస్వి జైస్వాల్ 'ఫుల్' షాట్‌కు ఓ ప్రత్యేకత




**చిన్ననాటి కోచ్ ఆరిఫ్ హుస్సేన్ వ్యాఖ్య**

ముంబై,ఫిబ్రవరి 20(ఆర్‌ఎన్‌ఎ):టీమ్ ఇండియా యువ సంచలనం యశస్వి జైస్వాల్ అమ్ములపొదిలోని 'పుల్' షాట్‌కు ఓ ప్రత్యేకత ఉందని అతడి చిన్ననాటి కోచ్ ఆరిఫ్ హుస్సేన్ వ్యాఖ్యానించాడు. ఈ సందర్భంగా అతడికి సంబంధించిన ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. 'యశస్వి లో ఏదో ప్రత్యేకత ఉందని మేం బలంగా నమ్మేవాళ్లం. దీంతో అతడి ప్రతిభకు పదునుపెట్టాలని భావించి ముంబయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. అతడికి ప్రయాణ ఖర్చులు, శిక్షణను అందించాం. ఆ ఫలితాలు ఇప్పుడు మన కళ్ల ముందు కనిపిస్తున్నాయి. అతడు చురుకైన ఆటగాడని మొదట్లోనే గుర్తించాం. 2007-08లో నా అకాడమీలో చేర్చుకొన్నాను. ఏడాదిలోపే సీనియర్ జట్టులో స్థానం సాధించాడు. అక్కడ అన్ని అవకాశాలను అందించాం' అని వివరించాడు. యశస్విని తీర్చిదిద్దడంలో ముంబయి క్రికెట్ అసోసియేషన్ పాత్ర చాలా ఉందని ఆరిఫ్ వెల్లడించాడు. 'నేడు అతడు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. దీనిని కొనసాగిస్తాడని ఆశిస్తున్నాను. మొదట్లో చాలా శ్రద్ధగా కృషి చేసి చాలా అంశాలు నేర్చుకొన్నాడు. నాయకత్వ లక్షణాలు చూపాడు. జైస్వాల్‌లో ఏదో ప్రత్యేకత ఉంది. ఎన్నడూ భయపడి వెనక్కి తగ్గలేదు. అతడికి 'పుల్' ఫ్యామిలీ షాట్ వంటిది. దీనికి కారణం అతని సోదరుడు తేజస్వి దీనిని అద్భుతంగా ఆడతాడు. ఈ యువ ఆటగాడు కూడా త్వరలోనే ఉన్నత శిఖరాలకు చేరుకొంటాడని ఆశిస్తున్నా' అని సగర్వంగా చెప్పాడు. యశస్వి టెస్ట్ కెరీర్‌ను ఘనంగా మొదలుపెట్టాడు. ఏడు మ్యాచ్‌ల్లో 861 పరుగులు సాధించాడు. వీటిల్లో రెండు ద్విశతకాలు, ఒక శతకం, రెండు అర్ధ శతకాలు ఉన్నాయి. ఇక ఇంగ్లాండ్‌పై స్వదేశంలో చెలరేగిపోయాడు. కేవలం ఆరు ఇన్నింగ్సుల్లో 545 పరుగులు చేశాడు. రెండు డబుల్ సెంచరీలూ ఈ సిరీస్‌లో సాధించనవే. అంతేకాదు ఇటీవల 12 సిక్సర్ల సాయంతో చేసిన 214 పరుగులతో వసీం అక్రం రికార్డును సమం చేశాడు. జైస్వాల్‌ను పాక్ దిగ్గజ స్పిన్నర్ డానిష్ కనేరియా పొగడ్తలతో ముంచెత్తాడు. అతడు తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ 'గంగూలీ, సెహ్వాగ్ ప్రతిభను కలబోసినట్లు యశస్వి ఆటతీరు ఉంటుంది. వీరూ లెఫ్ట్‌హ్యాండ్ వెర్షన్‌ను చూసినట్లనిపిస్తుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ సీమర్లలో అండర్సన్ ఒకడు. దాదాపు 700 వికెట్లు సాధించాడు. అలాంటి ఆటగాడు వేసిన ఉచ్చును ఈ కుర్రాడు వెంటనే గ్రహించాడు. దానిని పూర్తిగా ధ్వంసం చేశాడు' అని అన్నాడు. మరో యువ ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ కూడా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొన్నాడని డానిష్ అభిప్రాయపడ్డాడు. తాను చూసిన ఉత్తమ ఇన్నింగ్స్‌ల్లో అతడిది కూడా ఒకటని పేర్కొన్నాడు.

# బెన్‌స్టోక్స్ వస్తే బౌలింగ్ రాటుదేలుతుంది

## ఇంగ్లాండ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్




ముంబై,ఫిబ్రవరి 20(ఆర్‌ఎన్‌ఎ): టీమ్‌ఇండియాతో జరిగే చివరి రెండు టెస్టుల్లో బెన్ స్టోక్స్ బౌలింగ్ చేస్తే జట్టు మరింత బలంగా మారుతుందని ఇంగ్లాండ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ అన్నాడు. కానీ సవాళ్లతో కూడిన ఉపఖండ పిచ్‌లపై అతడు బౌలింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడని అనుకోవడంలేదన్నాడు. గతేడాది స్టోక్స్ మోకాలికి శస్త్ర చికిత్స జరిగింది. దీని నుంచి పూర్తిగా కోలుకునేందుకు తాత్కాలికంగా బౌలింగ్‌కు విరామం ఇచ్చాడు. గత మూడు టెస్టుల్లో ఆ లోటు స్పష్టంగా కనిపించింది. రాంచిలో జరగనున్న నాలుగో టెస్టుకు ముందు పిచ్ పరిస్థితి అంచనా వేసిన తర్వాతే స్టోక్స్ బౌలింగ్ చేయడంపై, తుది జట్టు ఎంపికపై నిర్ణయానికి వస్తామని మెకల్లమ్ తెలిపాడు. బెన్ స్టోక్స్ బౌలింగ్‌కు అందుబాటులో ఉంటే జట్టు మరింత బలంగా మారుతుంది. అతడు చాలా తెలివైనవాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయగలిగే ఫిట్‌నెస్ ఉండి ఎక్కువ ఓవర్లు వేసేలా శరీరం సహకరిస్తేనే అతడు బౌలింగ్‌కు దిగుతాడు. రాంచీ పిచ్‌ను అంచనా వేసిన తర్వాత తుది జట్టు ఎంపిక ఉంటుంది. ఒలి రాబిన్‌సన్ , అట్కిన్‌సన్ లాంటి ఆటగాళ్లతో మాకు బౌలింగ్ ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. నాలుగో టెస్టుకు స్పిన్ పిచ్‌ను సిద్ధం చేస్తారని అనుకుంటున్నాను. ఇప్పుడున్న జట్టుతో సంతృప్తిగా ఉన్నాం. గత మూడు టెస్టుల్లో మా ఆటగాళు మంచి ప్రదర్శనే చేశారు. చివరి రెండు టెస్టుల్లో తిరిగి పుంజుకుంటాం' అని అన్నాడు. మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1తో ముందంజలో నిలిచింది. వరుస ఓటములతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకులో ఇంగ్లాండ్ ఎనమిదో స్థానానికి పడిపోయింది. స్వదేశంలోని లార్డ్స్ మైదానంలో వచ్చే ఏడాది జరగనున్న÷నైల్లో ఆడాలనుకుంటే ఆ జట్టు తిరిగి పుంజుకోవాల్సిందే.

## చదువులకు ఊతమిచ్చేలా
## వైఎస్సార్ కళ్యాణమస్తు

**చదువుతో పాటు..వయసు నిబంధన పెట్టాం**

**బాల్య వివాహాలను కూడా అడ్డుకున్న ఘనత**

**10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు చెక్కులు**

**బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన సిఎం జగన్**

**అమరావతి,ఫిబ్రవరి20:** అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు కింద చెక్కులను సిఎం జగన్ అందించారు. వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ.78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేసారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ దేవుడి దయతో ఈరోజు మరో మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. దాదాపుగా 10,132 మంది జంటలకు మంచి చేసే కార్యక్రమం. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కార్యక్రమంలో... పిల్లలను చదవించే విషయంలో ఒక అడుగు ముందుకు వేసి, ఆ చదువులను ప్రోత్సహిస్తూ వధూవరులు ఇద్దరూ పదోతరగతి పాసై ఉండాలన్న నిబంధన పెట్టాం. దీనివల్ల ఈ స్కీంలో అర్హత రావాలంటే, ఆ మేరకు కనీస విద్యార్హత ఉండాలి కాబట్టి పిల్లలను చదివించడానికి ఈ కార్యక్రమం ప్రోత్సాహం ఇచ్చేదిగా ఉంటుంది. రెండో నిబంధన ప్రకారం కచ్చితంగా వధువుకు 18సంవత్సరాలు, వరుడికి 21 సంవత్సరాలు వయస్సు ఉండాలి. దీనివల్ల 15,16 సంవత్సరాలకే పదోతరగతి పూర్తయిన, 18 సంవత్సరాల కంటే ముందు పెళ్లి జరిగితే ఈ స్కీంకు అర్హత రాదు. మరోవైపు ఇంటర్‌మీడియట్ చదువుకు ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద సాయం చేస్తుంది కాబట్టి ఆ దిశగా అడుగులు వేస్తారు. ఇంటర్ పూర్తయిన తర్వాత పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విద్యాదీవెన కింద ప్రభుత్వం చెల్లిస్తుంది. పిల్లల బొర్డింగ్ అండ్ లాడ్జింగ్ ఖర్చులకోసం వసతి దీవెన కార్యక్రమం కింద డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి కోర్సులు చదివే వారికి ఆ విద్యాసంవత్సరంలో ప్రతి ఏప్రిల్‌లో ఒక్కోక్కరికి రూ.20వేల వరకు ఇస్తున్నాం. ఈ రెండు స్కీంలు ఉన్నాయి కాబట్టి చదువులను ప్రోత్సహిస్తూ.. ప్రతి అమ్మాయి, అబ్బాయి గ్రాడ్యుయేట్స్ అయ్యే విధంగా అడుగులు వేయించగలుగు తున్నామని అన్నారు. కుటుంబంలో తల్లి చదువుకుని ఉంటే ఆ తర్వాత తరంలో వచ్చే పిల్లలు ఆటోమేటిక్‌గా చదువుల బాటపడతారు. భవిష్యత్‌లో కుటుంబాల తలరాతలు మారాలన్నా, మంచి జీతాలతో ఉద్యోగాలు రావాలన్నా.. మంచి చదువులు మన చేతుల్లో ఉంటే, మన తలరాతలు మార్చే ఆస్తి మన చేతుల్లోనే ఉంటుందని జగన్ అన్నారు. ఈ దిశగా అడుగులు వేస్తూ.. గత ప్రభుత్వ హయాంలో వలె ఈ పథకాన్ని ఏదో నామ్‌కే వాస్తే ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు కాకుండా... ప్రతి క్వార్టర్ పూర్తయిన వెంటనే ఒక నెల వెరిఫికేషన్ చేసి తర్వాత ఇస్తున్నాం.సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో సర్టిఫికేట్ తీసుకోవాల్సిన అవసరం లేకుండా.. నేరుగా మన గ్రామ సచివాలయాల్లోనే మ్యారేజ్ సర్టిఫికేట్ ఇచ్చేటట్టు మార్పు చేశాం. ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొస్తూ... ఏ ఒక్కరూ మిస్ కాకుండా ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించేలా సచివాలయం వరకూ తీసుకునిపోయాం అని అన్నారు. గతంలో ఎస్సీలకు రూ.40వేలకే పరిమితమైన పథకాన్ని రూ.1లక్ష వరకు తీసుకునిపో యాం.అదే కులాంతర వివాహం అయితే రూ.1.20 లక్షల వరకూ పెంచాం. ఎస్టీలకు గతంలో రూ.50 మాత్రమే ఉంటే దాన్ని కూడా రూ.1లక్ష వరకు పెంచడంతోపాటు, కులాంత వివాహానికి రూ.1.20లక్షలకు పెంచాం.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com